తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 02-5-2024 

# బిజెపి గోబెల్స్ ప్రచారం

## అప్రమత్తంగా ఉండాలన్న హరీష్ రావు

**సిద్దిపేట,మే1:** బీఆఆర్ఎస్ పార్టీపై బీజేపీనేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్దాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం. రేపు పోలీసులు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం

మిగతా 2లో..



## కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా

# చేయగలరా?

### సిఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు

### తెలంగాణభవన్‌లో మే డే వేడుకల్లో బీఆర్ఎస్

### పాలమూరు నుంచి మన్నెను గెలిపించాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్,మే1:** తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉ ద్యమంలో కార్మికవర్గం

మిగతా 2లో..

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌కు

# బంపర్ మెజార్టీ

### కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి

### బిఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా

### అంజన్‌కుమార్‌తో కలసి ప్రచారంలో దానం



**హైదరాబాద్,మే1:** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర

మిగతా 2లో..

## సంక్షేమ కార్యక్రమాలకు

# డబ్బులు ఏవీ?

### మద్యం ఆదాయంమే సర్కార్‌కు ఆధారం

### అలవిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్

### మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటల విమర్శలు

**హైదరాబాద్,మే1:**

రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని



ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల

# తెలంగాణకు బిజెపి ఇచ్చింది గాడిదగుడ్డు

మేయిన్ పేజీ తరువాయి..

అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది..ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ ఇలా సాగింది.తెలంగాణ అడిగింది?...పాలమూరు – రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ...బీజేపీ ఇచ్చింది..'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ..బీజేపీ ఇచ్చింది. 'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'.తెలంగాణ అడిగింది...మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది ..'గాడిద గుడ్డు' తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు, పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

## బిజెపి గోబెల్స్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపాదించు కోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గతంలోనూ దుబ్బాక నుంచి నకిలీ వీడియోలు చేసి వదిలారని, బిజెపి అబద్దాలు విని, వీడియోలు చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు రఘునందన్ రావు అబద్దాలు చెప్పి గెలిచారని దుయ్యబట్టారు. రఘునందన్ రావు తప్పుడు మాటలు మానుకోవాలని చురకలంటించారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీష్ రావు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలో ఉన్న పార్క్ వాకింగ్ వచ్చిన వారితో హరీష్ ముచ్చటించారు. వాకింగ్ అనేది ఆరోగ్యకరమైన అలవాటు అని, వాకింగ్ తో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు.

## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

### రెండు ఎంపి సీట్లను గెలుస్తామన్న జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,మే1: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపోయని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా?

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. సమైక్య పాలనలో కరువు కాటకాలకు.. వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా.. కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా మారింది. బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో.. పడావుబడ్డ పాలమూరు నేల.. పసిడి పంటలతో సస్యశ్యామలమైంది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల అసమర్థత వల్ల వెనుకపడేయబడ్డ పాలమూరు ప్రాంతం.. కేసీఆర్ పరిపాలనలో సుభిక్షంగా మారింది. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా.. ఈ గడ్డపై మరోసారి ఎగరాల్సిన సమయం వచ్చింది. మన బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ, కొత్త రైల్వే లైన్లు, రైల్వే బ్రిడ్జిల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయంలో సాధించారు. లోక్‌సభలో సుమారు రెండు వందల చర్చల్లో పాల్గొని.. మూడు వందలకు పైగా ప్రశ్నలు సంధించారు. ఎంఎస్ఎన్ ఫౌండేషన్ ద్వారా కరోనా కష్టకాలంలో, ఇతర సమయాల్లో నిరుపేదలకు అండగా నిలిచారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి గళం.. మహబూబ్‌నగర్‌కి బలం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుస్తాం

మేయిన్ పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో రేవంత్, కేసీఆర్ తొండాట ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. చీప్ ట్రిక్స్‌తో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్ మాటలను ఇప్పుడు తెలంగాణ ప్రజలు నమ్మడం లేదన్నారు. దేశానికి సంబంధించిన ఈ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, మోదీకే ఓటు వేస్తామని రాష్ట్రంలోని చాలా గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. సెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ప్రజలు నిలదీస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. మోసపూరితమైన ఆరు గ్యారెంటీల కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజల వద్దకు వెళ్తున్న నాయకులను నిలదీస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలపై అడిగితే తాను మాట్లాడలేనని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చన్నారు. దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్టను దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని, ఓడిపోతామని భయంతో కాంగ్రెస్ ఈ విధంగా నీచానికి దిగజారిందని మండిపడ్డారు. దళిత, గిరిజన, బీసీలతోపాటు అగ్రవర్ణాల పేదల గురించి ఎలాంటి అవాకులు చెవాకులు పేలినా సహించేది లేదని హెచ్చరించారు.

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌కు బంపర్ మెజార్టీ

మొదటిపేజీ తరువాయి..

చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని



పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.

## సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ?

మొదటిపేజీ తరువాయి..

విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.



## రామ్ తో డైరెక్టర్ పరశురామ్ మూవీ ప్లాన్స్

విజయ్ దేవరకొండ హీరోగా ఫ్యామిలీ స్టార్ వంటి క్రేజీ ప్రాజెక్ట్ చేసిన దర్శకుడు పరశురామ్ ఇప్పుడు మరో యంగ్ హీరోతో సినిమా ప్లాన్ చేసుకుంటున్నారు. హీరో రామ్ ను ఈ డైరెక్టర్ అప్రోచ్ అయ్యారని తెలుస్తోంది. రామ్ హీరోగా పరశురామ్ ఓ మాస్ ఎంటర్ టైనర్ మూవీ చేసే ఆలోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. రామ్, పరశురామ్ పెట్ల మధ్య ఫార్మల్ మీటింగ్ ఇప్పటికే జరిగింది, కథ గురించి కూడా ఓ లైన్ అనుకున్నారట. హిట్స్ ఫ్లాప్స్ పక్కనపెడితే పరశురామ్ టాలెంటెడ్ డైరెక్టర్. అతని దర్శకత్వ ప్రతిభపై మన హీరోలకు నమ్మకం ఉంది. రామ్ కూడా పరశురామ్ తో వర్క్ చేసేందుకు ఇంట్రెస్ట్ గానే ఉన్నాడు. వీరి ప్రాజెక్ట్ పై త్వరలో క్లారిటీ రానుంది. ప్రస్తుతం రామ్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ లో నటిస్తున్నాడు. మార్చి 8న విడుదల కావాల్సిన ఈ సినిమా షూటింగ్ ఆలస్యమవుతూ రిలీజ్ వాయిదా పడింది. డబుల్ ఇస్మార్ట్ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది. రామ్ నెక్ట్ మూవీ పరశురామ్ తోనే ఉంటుందని తెలుస్తోంది



## డైరెక్టర్ సుకుమార్ కుమార్తెకు ఉత్తమ బాలనటిగా పురస్కారం

ప్రముఖ దర్శకుడు సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ఉత్తమ బాల నటిగా దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం గెల్చుకుంది. గాంధీ తాత చెట్టు చిత్రంలో ఉత్తమ నటనకు గాను ఈ అవార్డును అందజేశారు. మంగళవారం ఢిల్లిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును సుకృతి వేణి అందుకున్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌లో గ్రేడ్ 8 అభ్యసిస్తున్న సుకృతి వేణి నటించిన ఈ చిత్రం గతంలో కూడా పలు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి అవార్డులు గెల్చుకుంది. పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి సుకుమార్ వైఫ్ తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరించారు.




## ఎన్టీఆర్ నటన ఇష్టపడతా - అనుపమ్ ఖేర్

ఇండియా ఫైనెస్ట్ యాక్టర్స్ లో ఒకరు అనుపమ్ ఖేర్. హాలీవుడ్ సినిమాల్లోనూ నటించిన ఘనత ఆయనది. అనుపమ్ ఖేర్ కు ఇష్టమైన నటుల్లో ఎన్టీఆర్ ఒకరు. నిన్న ఎన్టీఆర్ అనుపమా ఖేర్ మీట్ అయ్యారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అనుపమ్ ఖేర్ షేర్ చేశారు. తనకు ఇష్టమైన నటుడు, పర్సన్ ఎన్టీఆర్ ను కలుసుకోవడం సంతోషంగా ఉందని, అతని సినిమాలు ఆకట్టుకుంటాయని అనుపమ్ ఖేర్ తన పోస్ట్ లో రాశారు. ఎన్టీఆర్ నటుడిగా మరింత ఎదగాలని అనుపమ్ ఖేర్ కోరుకున్నారు. ప్రస్తుతం వార్ 2 సినిమా చిత్రీకరణ కోసం ముంబైలో ఉన్నారు ఎన్టీఆర్. షూటింగ్ ముగిశాక అక్కడి ప్రముఖులతో పార్టీలు, మీటింగ్స్ చేస్తున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమాతో బాలీవుడ్ వారికి ఎన్టీఆర్ దగ్గరయ్యారు. ఇప్పుడు వార్ 2 లాంటి ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ చేస్తుండటంతో ఎన్టీఆర్ క్రేజ్ బాలీవుడ్ లో పెరిగింది. హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ నటిస్తున్న ఈ సినిమాను అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. నెక్ట్ ఇయర్ ఆగస్టు 15న వార్ 2 రిలీజ్ కానుంది.



## సందడిగా "ఆరంభం" మూవీ ట్రైలర్ లాంచ్

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటించిన సినిమా "ఆరంభం". ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మించారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహించారు. ఎమోషనల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన "ఆరంభం" సినిమా మే 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇవాళ ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు అజయ్ నాగ్ మాట్లాడుతూ – కన్నడ నవల ఆధారంగా ఈ మూవీకి స్క్రిప్ట్ చేశాను. కామన్ ఫ్రెండ్ ద్వారా నిర్మాత అభిషేక్ పరిచయం అయ్యారు. అలా ఈ మూవీ మొదలైంది. ఆరంభం సినిమా కథను లైన్ గా చెప్పాలంటే ఇద్దరు ఖైదీలు జైలు నుంచి తప్పించుకుంటారు. వారి కేసు ఇన్వెస్టిగేషన్ కోసం ఇద్దరు డిటెక్టివ్ లు రంగంలోకి దిగుతారు. వారికి ఒక డైరీ దొరుకుతుంది. ఖైదీల గురించి ఆ డైరీలో ఏముంది. వాళ్లు దొరికారా లేదా అనే ఇంట్రెస్టింగ్ గా సాగే స్టోరీ. మెయిన్ గా సినిమాలో డ్రామా ఉంటుంది. ఒక జానర్ లో కాకుండా వివిధ జానర్స్ లో ఉండే మూవీ ఇది. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం. అన్నారు.



## 'ప్రసన్న వదనం' సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ – హీరో సుహాస్

'ప్రసన్న వదనం' సినిమా వెయ్యిశాతం సక్సెస్ అవుతుందని అన్నారు హీరో సుహాస్. యూనిక్ కాన్సెప్ట్ తో వస్తున్న ఈ మూవీ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో 'ప్రసన్న వదనం' సినిమాను రూపొందించారు డైరెక్రట్ అర్జున్ వై కె. ఈ చిత్రాన్ని జెఎస్ మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మించారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్. ఎల్లుండి ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో జరిగిన ఇవాళ్టి ప్రెస్ మీట్ లో మూవీ టీమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సుహాస్ మాట్లాడుతూ – నేను డిఫరెంట్ మూవీస్ సెలెక్ట్ చేసుకోవడం కాదు అలాంటి కథలే నా దగ్గరకు వస్తున్నాయి. 'ప్రసన్న వదనం' కథ వినగానే నచ్చింది. ఈ సినిమా చూశాక కాన్ఫిడెంట్ గా చెబుతున్నాం. తప్పకుండా సినిమా సక్సెస్ అవుతుంది. నా సినిమాలన్నీ ప్రేక్షకులు బాగుందని మాట్లాడుకున్న తర్వాత జనాల్లోకి వెళ్తాయి. నా గత సినిమాల కంటే 'ప్రసన్న వదనం' పెద్ద హిట్ అవుతుంది. మంచి సినిమా చూశామనే ఫీలింగ్ కలిగిస్తుంది. ఈ సినిమాను సీట్ ఎడ్జ్ లో కూర్చుని చూస్తారు. 'ప్రసన్న వదనం' సినిమాలో అన్ని ఎమోషన్స్ ఆకట్టుకుంటాయి. మా సినిమాను తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, కర్ణాటకలో హొంబలే ఫిలింస్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు.



## "బాహుబలి 3" ప్రకటించిన దర్శకుడు రాజమౌళి

ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులు తిరగరాసిన సినిమా బాహుబలి. ఈ సిరీస్ లో వచ్చిన రెండు సినిమాలు ఘన విజయాలు సాధించాయి. హీరో ప్రభాస్, డైరెక్టర్ రాజమౌళికి వరల్డ్ వైడ్ ఫేమ్ తీసుకొచ్చాయి. ఇప్పుడీ ఫ్రాంఛైజీలో మూడో పార్ట్ కూడా అనౌన్స్ చేశాడు రాజమౌళి. అయితే ఇది సినిమా కాకుండా యానిమేషన్ సిరీస్ గా ఉండబోతోంది. ట్విట్టర్ ద్వారా బాహుబలి మూడో భాగానికి బాహుబలి ది క్రౌన్ ఆఫ్ బ్లడ్ అనే టైటిల్ ప్రకటించారు రాజమౌళి. త్వరలోనే ఈ సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేస్తున్నట్లు ఆయన ట్వీట్ చేశారు. బాహుబలి మాహిశ్మతి రాజ్యానికి తిరిగి రావాలని అక్కడి ప్రజలు కోరుకుంటే విశ్వంలో ఏ శక్తీ అతన్ని ఆపలేదు. బాహుబలి ది క్రౌన్ ఆఫ్ బ్లడ్ యానిమేటెడ్ సిరీస్ ట్రైలర్ త్వరలో రిలీజ్ చేస్తున్నాం అని ఆయన ట్వీట్ లో పేర్కొన్నారు. బాహుబలి 3 సినిమాగా వస్తే మరో సిల్వర్ స్క్రీన్ వండర్ ఆశించవచ్చు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నస్కల్ బిఆర్ఎస్ ఎంపీటీసీ వెంకటేష్, మాధవ రెడ్డి

**పరిగి, మే 01: (ప్రజా జ్యోతి)**
పరిగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరుశురామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లాల్ కృష్ణా ఆధ్వర్యంలో బుధవారం నస్కల్ బిఆర్ఎస్ ఎంపీటీసీ సంపూర్ణ వెంకటేష్ అలాగే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ



సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి వారిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి అహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న జనాదరణ చూసి ప్రత్యర్థులలో అయోమయ పరిస్థితి నెలకొని వుందని, ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నస్కల్ అశోక్, శ్రీధర్, పరిగి మండల నాయకులు, నస్కల్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే-డే వేడుకలు

**మల్కాజిగిరి, మే 1, (ప్రజాజ్యోతి):** అఖిల భారత అసంఘటిత రంగ కార్మికుల ఆటో యూని యన్ ఆధ్వర్యంలో బుధ వారం సఫిల్ గూడ లో మే డే వేడుకను ఘనంగా నిర్వహించారు.సఫిల్ గూడ ఆటోస్టాండ్ దగ్గర జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు, మల్కా జిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిలు హజరై జెండా ఆవిష్కరణ చేసి, పోస్టర్ ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా వారు కార్మికుల కు 'మే-డే' శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జన రల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, ప్రెసిడెంట్ తపెట్ల యాద గిరి,కనకయ్య,శ్రీకాంత్,బాబు,సీఎన్ జి బాబు, మల్లే ష్, కాంగ్రెస్ నాయకులు జీఎన్ వీ సతీష్ కుమా ర్,వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,వినోద్ యాద వ్, సంతోష్ రాందాస్, ఫరీద్,కన్నెమల్ల నాగరా జు, పివి సత్యనారాయ ణ,సిరిగిరి రాజు తదిత రులు పాల్గొన్నారు



## భర్తకు బుద్ధి చెప్పే భార్యగా..

పెళ్లి చూపులు ఫేమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ హీరోగా నటిస్తున్న సినిమాలో హీరోయిన్ గా కనిపించనుంది ఈషా రెబ్బ. మలయాళ హిట్ సినిమా జయ జయ జయహే తెలుగు రీమేక్ లో తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా రీసెంట్ గా ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంజీవ్ దర్శకత్వం వహిస్తున్నారు. జయ జయ జయహే సినిమా ఓటీటీలో తెలుగు ప్రేక్షకుల ఆదరణ పొందింది. భర్త కొడితే భార్య తిరిగి కొట్టాలనే కాన్సెప్ట్ తో జయ జయ జయహే సినిమా తెరకెక్కింది. అందుకు భార్యలు కరాటే, కుంఫూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని చెప్పే సినిమా ఇది. ఈ సినిమాలో హీరోయిన్ తనను కొట్టిన భర్తను తిరిగి కొడుతుంది. మారిపోయినట్లు నటించి భార్యను ప్రెగ్నెంట్ చేస్తాడు హీరో. ఆ తర్వాత ఆమె జీవితాన్ని ఎలా ఎదుర్కొంది అనేది ఎమోషనల్ గా, ఆసక్తికరంగా తెరకెక్కించారీ సినిమాలో. ఈ తెలుగు రీమేక్ వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.



## "రాజా సాబ్" సెట్‌లో నిధి అగర్వాల్

ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ మూవీ రాజా సాబ్. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో దర్శకుడు మారుతి రూపొందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. లేటెస్ట్ గా రాజా సాబ్ సెట్ లో జాయిన్ అయ్యింది నిధి అగర్వాల్. ఆమె ప్రభాస్ తో కలిసి పాట చిత్రీకరణలో పాల్గొంటోంది. రాజా సాబ్ సినిమా ప్రభాస్ ఇప్పటిదాకా చేయని హారర్ జానర్ లో తెరకెక్కుతోంది. దర్శకుడు మారుతి ఈ జానర్ లో ఇప్పటికే సక్సెస్ ఫుల్ సినిమా ప్రేమ కథా చిత్రమ్ చేసి ఉన్నాడు. ప్రభాస్ ను కొత్తగా తెరపై చూపించే ఈ సినిమాలో హీరోయిన్స్ కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. నిధి అగర్వాల్ క్యారెక్టర్ లవ్ లీగా, గ్లామరస్ గా ఉండనుందని తెలుస్తోంది. 1



## 'పుష్ప 2' ఫస్ట్ సాంగ్ రిలీజ్

అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న 'పుష్ప 2' సినిమా నుంచి మొదటి పాట రిలీజ్ అయ్యింది. పుష్ప పుష్ప పుష్ప రాజ్ అంటూ సాగే ఈ పాట అగ్రెసివ్ బీట్ తో ఆకట్టుకుంటోంది. ఈ పాటకు చంద్రబోస్ సాహిత్యాన్ని అందించగా..దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. నకాష్ అజీజ్, దీపక్ బ్లూ పాడారు. సోషల్ మీడియాలో పుష్ప ఫస్ట్ సింగిల్ పుష్ప పుష్ప సాంగ్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. ఈ సాంగ్ రిలీజ్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో అల్లు అర్జున్ కారులో నుంచి దిగి నడిచివస్తున్న స్టిల్ ఆకట్టుకుంటోంది. పుష్ప 2 చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఆగస్టు 15న ఈ సినిమాను విడుదల చేయబోతున్నారు.




## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ

కొడంగల్ మే 01 ప్రజా జ్యోతి న్యూస్ :
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న ఓటింగ్ ప్రక్రియ సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ మరియు బిజెపి పోటాపోటీగా తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు . ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కోడంగల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గంలోని ఉమ్మడి 5 మండలాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉమ్మడి మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం రకరకాల పద్ధతులలో ప్రజలను చైతన్య పరుస్తూ , కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చేయబోతున్న పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి కీ ఓటు వేసే విధంగా వివరిస్తున్నారు ప్రధాన పార్టీలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహంలో భాగంగా ప్రజల్లోకి దూసుకెళ్తూ ప్రత్యర్థి పార్టీలకు అంతు చిక్కకుండా గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ముసలి ముతక పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయానికి నీ వంతు సహకారం చేయాలని మీ ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా మీరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తూ మిగతా వారితో కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించాలని నాయకులు కార్యకర్తలు చెబుతూ ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ దూసుకెళు తున్న తీరు గమనార్హం.

## కార్మిక వర్గ ఐక్యతకు శ్రామికుల విజయానికి ప్రతిరూపం మేడే

### కోడంగల్ నియోజకవర్గ కర్షక కార్మిక మేడే శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి

**కోడంగల్ మే 1 ప్రజా జ్యోతి న్యూస్ ::**

కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 138వ దినోత్సవ కర్షక కార్మిక ప్రజలందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తప్పుపడుతూ దేశంలో రైతు కర్షక కార్మిక వర్గాలను అణగదొక్కుతూ పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను చేపడుతూ దేశ సంపదను సహజ వనరులను బడా కార్పోరేట్ శక్తులకు అప్పగించి సంపదను కేంద్రీకృతం చేస్తూ దేశ ప్రజలను మభ్యపెట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని దేశ ఆర్థిక సార్వభౌమ త్వ పరిరక్షణలో కీలకపాత్ర వహించే ప్రభుత్వ రంగాన్ని కుదేలు చేసి ప్రైవేట్ రంగ ప్రాధాన్యతను విచ్చలవిడిగా పెంచి చివరికి ఎఫ్డీఐ లను కూడా ఆహ్వానించింది అని అన్నారు . కార్మిక హక్కుల కోసం సంఘటితంగా పోరాడుతున్న కార్మిక వర్గాన్ని మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులు విభజన చేసి వారి ఐక్యతకు భంగం కలిగిస్తున్న తీరును కర్చక కార్మికులు గమనిస్తున్నారని కార్మికులు తమ హక్కుల కోసం సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు బిజెపి దుర్వినియోగం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని కేంద్రంలోని బిజెపి పార్టీకి హితోపలికారు . రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి తమ తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇక్కడి ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుక ఇవ్వాలని కోడంగల్ నియోజకవర్గం రైతులు , కర్షక,కార్మిక వర్గ, ప్రజలందరికీ కోరారు.

## వడ దెబ్బతో టీచర్ మృతి

**బషీరాబాద్ మే 01ప్రజా జ్యోతి**

ఎండలు తీవ్రత ఉండడంతో ఓ మహిళా టీచర్ వడదెబ్బతో మరణించడం జరిగిందని ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి,వికారాబాద్ జిల్లా బషీరాబాద్ తండా మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రాణి టీచర్ వయస్సు (45)తాండూర్ నెంబర్ వన్ స్కూల్లో పార్లమెంట్ ఎన్నికల ట్రైనింగ్ ముగించుకొని సాయంత్రం 5 గంటల సమయంలో



ఇంటికి తిరుగు ప్రయాణంలో తాండూర్ బస్టాండ్లో ఎండ తీవ్రతకు వడదెబ్బ కారణంగా వాంతులు చేసుకొని అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. హుటాహుటిన స్థానికులు తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వడదెబ్బతో మహిళా టీచర్ బలి కావడం విషాదంతో పాటు కలకలం రేపింది, కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకొని బోరున విలపించారు.

### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఫ్రోబెల్స్ గార్డెన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మల్కాజిగిరి, మే 1, (ప్రజా జ్యోతి):** మంగళవారం వెలవడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మల్కా జిగిరి ప్రశాంత్ నగర్ కు చెందిన ఫ్రోబెల్స్ గార్డెన్ హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. లిప్సిక, ఆశ్లేష, నిహారిక అనే విద్యార్థినులు 10 జీపీఏ పాయింట్లు సాధించి స్కూల్ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఫ్రోబెల్స్ గార్డెన్ హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఇందుమతి మాట్లాడుతూ, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్ర వినూతన, వికాసిత తదితర ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఈ ఏడాది తణ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించగలిగారని ప్రశం సించారు. ఈ సంద ర్భం గా మ- స్కూల్ టాపర్స్ కు పుష్పగుచ్చాలు అందజే సి అభినందనలు తెలి యజేశారు.




## ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే మందకృష్ణ మాదిగ కనిపిస్తాడు

### - బిజెపికి ఓటు వేయమనడం సిగ్గుచేటు
### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె.రాజు

**వికారాబాద్ ప్రతినిధి,మే 01(ప్రజా జ్యోతి):**

మందకృష్ణ మాదిగ తన స్వార్థం, తన కడుపు నింపుకోవడం కోసమే ఎంఆర్పిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశాడని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కె.రాజు విమర్శించారు. బిజెపికి మాదిగలు మద్దతు తెలపాలని సభాముఖంగా చెప్పడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో శాసనసభాపతి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ సామజిక వర్గం నాయకులు పి.మల్లేశం, ధన్నారం జంగయ్య, బక్క యాదగిరి, బుచ్చయ్య, మల్లేశం, కొత్తగడి నాగరాజు, ముత్తెరగల్ల ప్రమోద్ కుమార్ లుహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలు వచ్చినప్పుడు మందకృష్ణ మాదిగ తన స్వలాభం కోసమే ప్రత్యక్షమవుతాడన్నారు. మాదిగలు అంతా బిజెపికి ఓటు వేయమనడం మందకృష్ణ మాదిగ పిలుపునివ్వడం సరి కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంతో మేలు చేసిందన్నారు. బిజెపి మోసపూరిత పార్టీ అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పి.మల్లేశం మాట్లాడుతూ, మాదిగలకు పూర్తి న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఎన్నికల సమయంలోనే మందకృష్ణ మాదిగకు మాదిగలు గుర్తుకు వస్తారా అని ప్రశ్నించారు. మాదిగలకు అన్యాయం చేసిన బిజెపి పార్టీకి మాదిగలు ఓటు వేయరని ధీమా వ్యక్తం చేశారు. దళితులకు అన్యాయం జరిగినప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నావని ఆయన మీడియా ముఖంగా ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో దళితులు ఆపదలో ఉన్నప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నారని ప్రశ్నించారు.



మందకృష్ణ మాదిగ మాటలు వినాల్సిన అవసరం మాదిగలకు లేదని స్పష్టం చేశారు. మాదిగల అందరూ కన్నెర్ర చేస్తే మందకృష్ణ మాదిగ తట్టా బుట్టా సర్దుకొని పారిపోతాడని ఘాటుగా విమర్శించారు.

## మల్కాజిగిరి అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం 'కాంగ్రెస్' ను గెలిపించండి: మైనంపల్లి హన్మంతరావు

**మౌలాలి, మే 1, (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల ఫలాల కోసం ఈ నెల 13 న జరగబోయే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం ఎన్నికల్లో 'కాంగ్రెస్' ను గెలిపించాలని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే, పార్లమెంట్ నియోజక వర్గం ఇన్ ఛార్జ్ మైనంపల్లి హన్మంతరావు కోరారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన, కాంగ్రెస్ మల్కా జిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ రైల్వే ట్రాక్ దగ్గర,అలాగే ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బిజేఆర్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనం పల్లి హన్మంతరావుమాట్లాడుతూ..రేవంత్ రెడ్డి సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరిలో మరో సారి కాంగ్రెస్ ను గెలిపిస్తే, నియోజకవర్గం అభివృద్ధి తో పాటు ఎన్నికల్లో ఇచ్చి న హామీల అమలుకు కృషి చేస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సంపూర్ణ మద్దతుతో మల్కాజిగిరి నియోజకవర్గంలో పేద ప్రజలకు ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చే స్తున్నామని తెలిపారు.

అలాగే పార్లమెంట్ ఎన్ని కల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్య ర్థి పట్నం సునీత మహేం దర్ రెడ్డిని ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపిస్తే అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేలా తాను చర్యలు తీసుకుంటానన్నారు. మల్కాజిగిరి ప్రజలంతా ఈ సారి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరా రు. కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి నాయ కత్వంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ జర్నీ, రూ 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్



ల వరకూ ఉచితవిద్యుత్, ఆరోగ్యశ్రీ తదితర పథ కాలు అమలు చేస్తుంద న్నారు. మిగిలిన పథకా లన్ని ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభు త్వం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఇవి గుర్తించి ఈ ఎన్నికల్లో ప్రజలందరూ 'చేతి' గుర్తు కు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించా లని ఆమె కోరారు. తనను గెలిపిస్తే అందరికీ అందు బాటులో ఉండి, మీ సమ స్యలను పరిష్కరిస్తానని ఆమె హామీనిచ్చారు. ఈ కార్యక్రమాలలో ఇంచార్జి హరివర్ధన్ రెడ్డి,ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సీనియర్ నేత లు చంద్రశేఖర్,పిట్టల శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్,బి కే శ్రీనివాస్, వెంకటేష్, జలేందర్ రెడ్డి, గుండా నిరంజన్, ఉమేష్ సింగ్,సత్యమూర్తి, బాబు, సత్య నారాయణ, రోజా రమణి, పంజా శ్రీనివాస్ యాదవ్, పోతుల వినోద్ యాదవ్, సంతోష్ రాం దాస్,ఆగమయ్య, ధర్మేష్ యాదవ్,కీర్తి గణేష్, వైనాల ప్రవీణ్, ప్రభావతి, శ్యామ్ రావు, గద్వాల జ్యోతి, బ్రమ్మ య్య, ఉపేందర్,సంతోష్ రాందాస్, పద్మ, శంకర్ రావు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మే డే వేడుకలు

**మల్కాజిగిరి, మే 1, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని (మేడే వేడుకలు) ఘనం గా నిర్వహించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో



జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. "ప్రపంచ వ్యాప్తం గా ఉన్న కార్మిక సంఘాలు అన్ని మేడే ను ఒక పండగలా జరుపు కుంటారని తెలి పారు. ఈ ఎన్నికల్లో కార్మికులందరూ ఏకమై తనను గెలిపిస్తే,వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కార్మికులు,మేడే వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశా రు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్,నాయ కులు నారాయణ, వేము ల మారయ్య, కార్మిక సంఘాల యూనియన్ల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.



## సారథి న్యూస్ లోగో ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ మే 01(ప్రజాజ్యోతి )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం ఇటీవల నూతనంగా ప్రారంభించిన సారథి న్యూస్ యూ ట్యూబ్ చానెల్ లోగో ఆవిష్కరించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు



జర్నలిస్టులు అని ప్రజా సమస్యలను వెలికి తీసి వారికి అండగా నిలిచేవారే నిజమైన జర్నలిస్టులు అని దుబ్బాక నియోజక వర్గం విజన్ ఆంధ్ర ఇంచార్జీ గుడాల శేఖర్ గుప్తా, గజ్వేల్ మండల విజన్ ఆంధ్ర ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సారథి న్యూస్ యూట్యూబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని,సారథి న్యూస్ లోగో ఆవిష్కరణ మా చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సారథి న్యూస్ టీమ్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల సమస్యలపై గళం విప్పుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని సారథి న్యూస్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,నాయకులు నరేందర్ రెడ్డి, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి

**తొగుట మే 01 (ప్రజా జ్యోతి) :**
సిద్దిపేటలో తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ కు మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని పలు నియోజకవర్గాల నుండి



కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీల మధు ముదిరాజును ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## దుద్దెడ లో ఘనంగా కార్మిక దినోత్సవం

**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**
మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో సిఐటియూ గ్రామ శాఖ





అధ్యక్షుడు జగపతి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం మేడే ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, మిద్దె కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మే డేకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉందని, వేలాది మంది కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పని గంటలు తగ్గించాలని పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ అమెరికా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారని అప్పటి నుండి మే 1 న కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం దుద్దెడ సబ్ స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరణ జేవిఎం మల్లేశం చేశారు. కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్, గాజులపాటి రాజు, సుధాకర్, ప్రేమ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు

### -ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం

**మర్కూక్ మే 01(ప్రజాజ్యోతి )**
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ పందు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం. మే 1 న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మాజీ సీఎం దత్తత గ్రామం అయినా ఎర్రవల్లి లో కార్మిక సంఘం సభ్యుల సామ్రాజ్యవాద పెట్టుబడి దారి దోపిడి వ్యవస్థలో వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మికులకు నివాళులర్పించి, కార్మికుల చిహ్నంగా భావించే జెండాను గ్రామ కార్మికుల సంఘం సభ్యుల సమక్షంలో ఎగరవేయడం జరిగింది. అనంతరం గ్రామంలో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ1866 సంవత్సరంలో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు,శ్రామికులు మే 1 వ తేదీన ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘం సభ్యులు తొందూర్ శేఖర్, తొందూర్ ఎల్లయ్య, కొంతం జహంగీర్, అక్కరం బిక్షపతి, మల్లని యాదయ్య,



తడెం సత్తయ్య, తడెం రాములు, సైదు రవి,మల్లని బాబు, ఏరోల్లా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు రఘునందన్ రావు ను విమర్శించడం సరైనది కాదు

### బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గ్రామాల అభివృద్ధి
### -బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్.

**రాయపోల్ మే 1 ప్రజా జ్యోతి**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు,కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మీరు రఘునందన్ రావును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, మంగళవారం రాయ-





పోల్ మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో రఘునందన్ రావు పై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గతంలో దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్న రఘునందన్ రావు ఏమి అభివృద్ధి చేయలేదని రైతులకు ఎడ్లు, నాగలి ఇస్తానని ఇవ్వలేదని జేబులో కత్తెర పెట్టుకొని తిరుగాడని,యు-

వతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నో మాయమాటలు చెప్పి ఉప ఎన్నికల్లో గెలుపొంది చేసింది ఏం లేదని అందుకే ప్రజలు శాసనసభ ఎన్నికల్లో ఓడించారు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఎంపీగా ఎలా ఓటు వేస్తారని విమర్శించడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్ని గ్రామాలు తిరిగాడు? ఎలాంటి హోదా లేకున్నా కనీసం వార్డు సభ్యులుగా గెలుపొందని వ్యక్తి అధికారికంగా నియోజకవర్గంలో శంకుస్థాపనలు చేస్తుంటే ఏమి చేస్తున్నావని,అస్సలు దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరు అని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రోటోకాల్ గుర్తుకు రావడం లేదా అని ఎద్దేవా చేశారు. రఘునందన్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుబ్బాక నియోజకవర్గం నిధులన్నీ ఆనాటి మంత్రి హరీశ్ రావు సిద్దిపేటకు తీసుకెళ్తుంటే నువ్వెందుకు ఎంపీగా ప్రశ్నించలేదన్నారు. వెంకటరామిరెడ్డి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలను బలవంతంగా ఊర్లను ఖాళీచేయించి వారికి సరైన నష్టపరిహారం అందించకుండానే ప్రాజెక్టు నిర్మాణం చేసి ఎంతోమంది రైతులను హరిగోస పెట్టారు. అలాంటి మీరు 100 కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటుచేసి, నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ప్రజలకు ఉచితంగా ఇస్తానని, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని చెప్తూ ఓట్లు అడుగుతున్నాడు. వెంకటరామిరెడ్డి వందల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. రఘునందన్ రావు దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, అది నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకట గౌడ్, మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి, మండల ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, నరేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ వెంకట్ గౌడ్, నాయకులు ఆంజనేయులు, ఆనంద్, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కే పట్టం కట్టాలి

**తొగుట, మే 1( ప్రజా జ్యోతి ):** కేవలం నాలుగు మాసాల పాలనలో తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో తెలిసిపోయిందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. మండలంలోని వెంకట్రావుపేటలో బుధవారం వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించడంతో పాటు బీడు భూముల్లో గోదావరి నీళ్లను పారించాడన్నారు. ఇంటింటికి తాగునీళ్లు, రైతుబంధు, రైతు బీమా, 200 పించిన్ ను 2000లకు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టధాఖలు చేయడం జరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తాయని, కేసీఆర్ తెలంగాణ ప్రజల కేంద్రంగా పనిచేస్తారని తెలిపారు. కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామరెడ్డి 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు. అనంతరం గ్రామంలోని సోమినోని కుంటలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు దబ్బికార్ పెంటోజీ, పిట్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు పాత్కుల



వెంకటేషం, జీడిపల్లి మోహన్ రెడ్డి, సుతారి రాములు, బందారు స్వామిగౌడ్, సిరిసిల్లా రాజేశం, ఎర్రోల్ల చంద్రం, పాత్కుల బాలేష్ తదితరులు పాల్గొన్నారు. %×

## బిజెపిలో చేరిక

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ప్రధాని మోడీ నాయకత్వాన్ని బలపరిచి కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు.బుధవారం సిద్దిపేటలోని పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో 14 మంది వాకింగ్ అసోసియేషన్ సభ్యులు రఘునందన్ రావు సమక్షంలో బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న ఎన్నికలని అన్నారు.ఓటు వేసేటప్పుడు ఎవరికి వేస్తే దేశం బాగుపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయని విమర్శించారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.ప్రజల దీవెనలతో మెదక్ లో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి,విభీషణ రెడ్డి,సంతోష్,దినేష్, మార్కండేయులు,రాజు తదితరులు పాల్గొన్నారు.



## భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం

**చిన్నకోడూర్, మే1 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో బిజెపి గెలుపు ఖాయమని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాముని పట్ల లో ఇంటింటి



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. బిజెపి కార్యకర్తలు రఘునందన్ రావు గెలుపు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రే మాణిక్యం, యోహాన్ , లింగం, శ్రీనివాస్ ,చంద్రం సురేందర్, అంజయ్య, రవి, రమేష్ , నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం: ఆరెపల్లి శ్రీనివాస్

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** మెదక్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కష్టాల్లో ఉన్నప్పుడు మెదక్ ప్రజలు ఆదరించి ఇందిరమ్మను భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించారని గుర్తు చేశారు.



మెదక్ జిల్లాను ఇందిరా గాంధీ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. మెదక్ స్థానం కాంగ్రెస్ కు కంచుకోట అని, కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి బీసీ బిడ్డ నీలం మదుకు ఓటేసి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు వార్డ్ మెంబర్ స్థాయి నుండి సర్పంచి స్థాయి వరకు ఎదిగి ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్న నీలం మధును గెలిపించాలని కోరారు.

## బేగంపేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి

**రాయపోల్ మే 1(ప్రజాజ్యోతి):** మెదక్ ఎంపీ గా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని గ్రామంలో బీజేపీ శ్రేణులు



రఘునందన్ రావుకు మద్దతుగా బేగంపేట్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంల ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా బిజెపి కరపత్రాలను ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా ఏ ఇంటికి వెళ్లిన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉంటుందని యువకులు మహిళలు వృద్ధులు అందరూ ముక్తకంఠంతో బిజెపికి ఓటు వేస్తామని రఘునందన్ రావును గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో మాధవనేని రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని దేశంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ గెలవడం ఖాయం అని ఆయన వ్యక్తం చేశారు దుబ్బాక నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీ మాధవనేని రఘునందన్ రావుకే దక్కుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధర్మసమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్ విస్తృత ప్రచారం

**తొగుట మే 01( ప్రజా జ్యోతి) :** బీసీ ఎస్సీ ఎస్టీలైన సబ్బండ కులాల తరపున ఉన్న ఏకైక పార్టీ ధర్మసమాజ్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్ ప్రచార కార్యక్రమం మండలంలోని కాన్గల్, పెద్ద మాసన్ పల్లి, బండారుపల్లి, తోగుట గ్రామాలలో జరిగింది.
ఈ సందర్బంగా అభ్యర్థి లక్ష్మణ్ మాట్లాడతూ ధర్మసమాజ్ పార్టీకి ఎన్నికల కమిషన్ చెప్పుల గుర్తు కేటాయించిందని ఆ గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలని ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్.బిజెపి. కాంగ్రెస్ పార్టీలన్నీ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు వ్యతిరేకమని భారత రాజ్యాంగాన్ని నిర్మూలించడానికి అవి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. భారత రాజ్యాంగ రక్షణ పార్టీగా ధర్మసమాజ్ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. 18 సార్లు మెదక్ పార్లమెంటుకు ఎన్నికలు జరగగా రెడ్డి.వెలమ. కులస్తులు మాత్రమే ఆ పార్లమెంటును శాసిస్తున్నారని అవి శాతం లేని ఈ వర్గాలకు ఎందుకు ఓటేయాలని అన్నారు. 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల పార్టీ ప్రతినిధి అన్ని లక్ష్మణ్ గెలిపించుకుందామని మరోసారి కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బలిపీఠం ఎక్కింది బీసీ ఎస్సీ ఎస్టీలైతే లబ్ధి పొదింది కేవలం రెడ్డి. వెలుమాలని ఆరోపించారు. రెడ్డి.వెలుమలకు రాజకీయ చరమగీతం పాడి అన్నగారిన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టిందికి ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుందన్నారు. చెప్పుల గుర్తుకు ఓటు వేసి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి అన్నెల లక్ష్మణ్ గెలిపించాలని మరోసారి



విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జిల్లా నాయకులు కనకరాజు నందు మండల నాయకులు కరుణాకర్,నాంపల్లి పాల్గొన్నారు.

# నెలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని..

**తొగుట మే01 (ప్రజా జ్యోతి) :** బుధ వారం రోజున మండల కేంద్రంలో ప్రపంచ కార్మీక దినోత్స వం మేడే



సందర్భంగా గ్రామ పంచాయితి కార్మిక సంఘం నాయకులు మస్కురి శంకర్, ఆశా, అంగ న్వాడీ, గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా 1886లో చికాగో నగరంలో హే మార్కెట్లో హక్కుల సాధన కోసం కార్మికులు వీరో చితమైన పోరాటం చేశారన్నారు. కార్మికులపై పెట్టు బడుదారులు, ప్రభుత్వం కలిసి పోలీసులచే కాల్పు లు జరిపించి అనేకమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. మరణించిన అమరవీరు ల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితం గా ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం, యూనియన్ పెట్టుకునే హక్కు, వేత నాలు రోజువారి కూలీలు వెంచుకునే బేరాసారాల హక్కు లభించిందని గుర్తు చేశారు. దేశంలోనీ బిజెపి ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు లాభాలు చేకూరుస్తూ కార్మికుల అన్యాయం చేస్తుందని విమర్శించారు. దేశంలో స్కీం వర్కర్లు గా పనిచేస్తు న్న వారిని కార్మికులుగా గుర్తించడానికి కేంద్ర ప్రభు త్వం సిద్ధంగా లేదన్నారు. అంగన్వాడీ, ఆశా, గ్రామ పంచాయతీ కార్మికులకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుకూలంగా నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
పోరాటాలు చేస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు వేత నం ఉంటే సరిపోతుందని నిర్ణయం చేయడం సరి కాదన్నారు. కార్మికులను మోసం చేయడమే తప్ప మరోటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 29 కార్మిక చట్టాలు రద్దు చేయడం వల్ల యూనియన్ పెట్టు కునే హక్కు, సమ్మె చేసే హక్కు పూర్తిగా రద్దు అవు తుందని మండిపడ్డారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ విదేశీ, స్వదేశీ సంస్థలకు అప్పగిస్తూ దేశ సంపాదన లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు మాధవి, రేణుక, రేఖ, భాగ్య, శ్యామల, జ్యోతి, దేవమ్మ, విజయ, సునీత, శోభ, ఆశా కార్మి కుల మండల అధ్యక్షురాలు ప్రావీన, గ్రామ పంచా యతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్, నర్సింలు, మాణిక్యం, బాల్ రాజ్, రాములు, శ్యామల, నర్సయ్య, పోచయ్య, సాయిలు, మల్లేశం పాల్గొన్నారు.

# ఘనంగా మేడే కార్మిక దినోత్సవ వేడుకలు

**చిన్నకోడూర్, మే1(ప్రజాజ్యోతి):** మండల పరిధి రామునిపట్ల గ్రామంలోకొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగామారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగునుఅందించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈచాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి (రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రీయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు. విజయాన్ని గుర్తుగా మే 1ను కార్మిక దినోత్సవంగా ఎంచుకున్నారు కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్



బొల్లం కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భానుచందర్, కూరపాటి నరేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ, భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జేరిపోతుల రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎలక్షన్లలో బొంద పెట్టాలి

## 19 వార్డు కొండం సిపిఎం కార్యదర్శి సంజీవ్ కుమార్

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ప్రపంచ కార్మికులారా ఏకంకండి మే డే సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ చౌరస్తాలో సిపిఎం 19వ వార్డు కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్ అరుణ పతాకం ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోయారు. సమ్మె హక్కు కాల రాయబడింది. అని 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల పెంచేలా నిర్ణయం ఇచ్చింది కొట్లాది అసంఘిత రంగ కార్మికులకు ఈఎస్ఐ పెన్షన్ నెలకు 10,000 పెంచడానికి బిజెపికి మనసుకుపోవడం లేదు ఈ ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్లను పునరుద్ధరించడానికి అంగీకంచడం లేదు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదు 2022 విద్యుత్ సవర్ణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వ తన బాధ్యత నుండి తప్పుకుని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగ బడింది. దీని ప్రభావం తెలంగాణలోని రైతాంగం పై తీవ్రంగా పడుతుంది.



వినియోగదారులు ఇప్పుడు చెల్లిస్తున్న యూనిట్ ధర కంటే అనేక రేట్లు కరెంటు బిల్లులు చెల్లించాలి వస్తుంది దీనివల్ల రైతులు కార్మికుల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే పరిస్థితి ఈ బీజేపి ప్రభుత్వం తీసుకొస్తుంది కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికలు ఈ బీజేపీ ప్రభుత్వాన్ని బొంద పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ నాయకురాలు చెప్పాలా బాలమణి చెప్పాలా ఉమామహేశ్వర్ జువ్వన బాలు పెర్క శేఖర్ జస్వంత్ మున్నా తదితరులు పాల్గొన్నారు

### సజావుగా పార్లమెంట్ ఎన్నికల

# నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 1.** సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు. బుధవారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, వెబ్ క్యాస్టింగ్, తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు , ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాల పై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటిలో ఓటు వేసే సమయంలో ఓటర్ల గోప్యాయత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియో గ్రాఫీ చేయాలని అన్నారు. మే 13నపోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని, గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగిన అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ 6 గంటల వరకు పొడిగించిందని ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో రూపొందించిన తుది ఓటర్ జాబితా మేరకు ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ , త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నోడల్ అధికారులకు, వివిధ బృందాలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నామనిప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు తెలిపారు. జిల్లాలో 6,80,921 మంది ఓటర్లు ఉన్నారని, 913 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో 64 సమస్యాత్మక లొకేషన్లు, 183 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి తగు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, 516 కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామన్నారు. 72 శాతం ఓటర్లకు ఓటరు స్లిప్పులతో పాటు ఓటర్ గైడ్ పుస్తకాన్ని అందించామని, మరో మూడు రోజులల్లో వంద శాతం ఓటరు స్లిప్పులు పంపిణి చేస్తామని చెప్పారు. జిల్లాలో 26 వేల నూతన ఎపిక్ కార్డులు పంపిణి చేశామని చెప్పారు. ఈ నెల




13 న ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల జరుగు పోలింగ్ కు, ఓటర్లు సాధ్యమైనంతవరకు ఉదయం వేళలోనే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కలిగిస్తున్నామన్నారు. జిల్లాకు అదనంగా వచ్చిన ఈవీఎం ల ప్రథమ స్థాయిలో చెకింగ్ చేస్తున్నామని, 2వ విడత ఈవీఎం ల ర్యాండమైజెషన్ ఈ నెల 3 న నిర్వహిస్తామని, 4 న ఈవీఎం ల కమీషనింగ్ చేస్తామని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు రెండవ ర్యాండమైజెషన్, మైక్రో అబ్జర్వర్ల మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించి శిక్షణ ఇస్తున్నామన్నారు. 439 మంది సీనియర్ సిటిజన్లు, దివ్యంగులు ఓటు హక్కు వినియోగించుకొనుటకు గాను ఈ నెల 4,5 తేదీలలో హెూమ్ ఓటింగ్ నిర్వహించనున్నామని, ఇందుకోసం 25 బృందాలను సిద్ధం చేసి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారమందించామని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులు, అత్యవసర సేవ విభాగంలో పనిచేస్తూ పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న 6,047 మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకొనుటకు వీలుగా ఈ నెల 4,5 తేదీలలో ఆర్.డి.ఓ. కార్యాలయాలలో పోస్టల్ ఓటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ప్రతి నియోజక వర్గంలో 8 చొప్పున మాడల్ పోలింగ్ స్టేషన్లు , 5 మహిళా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాగా ప్రతి నియోజక వర్గంలో ఒకొక్కటి చొప్పున యూత్ మరియు దివ్యంగుల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా ఎంసిసి, జిల్లా గ్రీవెన్స్ సెల్ పటిష్టంగా పనిచేస్తున్నాయని అన్నారు. ఎంఎంసిఎంసి ద్వారా రాజకీయ ప్రకటనలపై నిఘా పెట్టమని, సి-విజిల్ ద్వారా వచ్చిన 53 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నామని, 1950 టోల్ ఫ్రీ నెంబరు ద్వారా 592 కాల్స్ రాగా పరిష్కరించామని, అందులో ప్రధానంగా ఎపిక్ కార్డుల సమాచారాన్ని సంబంధించినవే ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ అధికారులు వరదా రెడ్డి, శ్రీనివాస్, అంబాజీ, మధుసూదన్, మురళి కృష్ణ, విజయకుమార్, కలెక్టర్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, సూపరింటెండెంట్ రషీద్, అనిల్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# బీబీ పాటిల్ బిజినెస్ పాటిల్

– ఒక రోజు జై శ్రీరామ్ అనని వ్యక్తికి బీజేపీ టికెట్టు

– మోడీ, అమిత్ ష పదవి దాహంతో బిజెపిని వాడుకుంటున్నారు

– ధర్మరక్షణకు ప్రాణం అర్పిస్తా – ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతరావు



**జుక్కల్ ఆర్సీ ప్రజా జ్యోతి మే 1** 10 సంవత్సరాలు ఎంపీగా ఉన్న బీబీపాటిల్ జహీరాబాద్ పార్లమెంట్లో గానీ జుక్కల్ నియోజకవర్గం గాని ఎలాంటి అభివృద్ధి పరచలేదని ఆయన బిజినెస్ పాటిల్ కాదని పనికి రాని బెకార్ పాటిల్ అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బుధవారం నాడు జుక్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు కార్యకర్తలు అభిమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు, ఒక్కసారి కూడా జైశ్రీరామ్ అనని బిబిపాటిల్ కు బిజెపి ఎంపీ టికెట్ ఇవ్వడం లోని అంతర్యాన్ని ప్రజలు గ్రహించాలని,ప్రశ్నించారు బిజెపిలో సంవత్సరాల తారబడి నిస్వార్థంగా సేవచేసే నాయకులు ఉన్నప్పటికీ వారికి టికెట్ ఇవ్వకుండా బీబీపటేల్ కి టికెట్ ఇవ్వటం వెనుక మోడీ,అమిత్ షా అంతర్యాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఆబ్ కి బార్ మోడీ సర్కార్..అంటున్నారు గాని ఆబ్ కి బార్ బీజేపీ సర్కార్ అని అనటం లేదని ఇది మోడీ అమిత్ షా గేమ్ ప్లానింగ్ ఆడుతున్నారని బిజెపి పార్టీని వీరు ఆసరాగా చేసుకుని పదవులు పొందుతున్నారన్నారు, గతంలో ఉన్న బిజెపికి ఇప్పుడు ఉన్న బిజెపికి చాలా తేడా ఉందని గత బిజెపి ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కూడా ఇతర పార్టీల ప్రభుత్వాలను పడగొట్టలేదని ధర్మ రక్షణ,దేశరక్షణ,అభిరుద్దే దేయంగా ముందుకు సాగేదాని ఇప్పుడు బీజేపీని అడ్డుపెట్టుకొని దేశప్రజల భక్తిని ఆసరాగా చేసుకుని వారికి దేవుని పేరుతో మభ్యపెట్టి అంత ప్రవేటు పరం చెయ్యటం,రైతుల నల్ల చట్టాలు తీసుకొని రావటం,జిఎస్టీ,తో పాటు ధరల పెరుగుదల,ధాన్యానికి మద్ధతు ఇవ్వకావాపోటం, ఆదాని, అంబానీ వంటి వారికి మేలుచెయ్యటం జరగిందన్నారు.ప్రస్తుతం ఈ బిజెపి కేవలం ఎన్నికల గెలుపు కోసం హిందుత్వత్వాన్ని వాడుకుంటుందని,నిజమైన హిందు ఏజండా ఉంది ఉంటే మహారాష్ట్ర లోని కట్టర్ హిందూత్వ పార్టీ అయినా శివసేనను గద్దె దించేది కాదని హిందుత్వాదులందరూ ఇట్టి గుర్తించాలన్నారు, మోడీ అమీత్ షా హిందుత్వాన్ని వాడుకొని పదవులు కైవాసం చేసుకుంటున్నారని దేశ ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలి అన్నారు. భారతదేశాన్ని రాముడు కాపాడుకుంటున్నాడని ఇంకా కాపాడుతాడని రాముడు కాపాడినప్పుడు బిజెపి అవసరమేముందాని అన్నారు తాము కూడా ధర్మరక్షణకు కట్టుబడి ఉన్నానని ధర్మ రక్షణ కోసం తన ప్రాణాలైనా అర్పిస్తానని ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్రావు అన్నారు శ్రీరాముడు పవిత్రమైన స్థలాలో,గుడులలో గోపురాల్లో ఉండాలని, కానీ బిజెపి పార్టీ శ్రీరాముని రోడ్డు మీద తీసుకురావటం విడ్డురంగా ఉందన్నారు, ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఒకవేళ బిబిపాటిల్ గెలిపిస్తే ఆయన ఢిల్లీలో డీల్ చేస్తూ మహారాష్ట్రలో వ్యాపారం చేస్తూ జుక్కల్ నియోజకవర్గాన్ని అంధకారంలో నెట్టడం జరుగుతుందన్నారు, కేంద్రంలో తిరిగి మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీనవర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి ప్రజలు ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు,కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కుటుంబం మూడు తరాల నుండి ప్రజాసేవకు అంకితమై ఉందని, సురేష్ షెట్కార్ సామాన్య వ్యక్తిగా ప్రజలకు అందుబాటులో ఉంటారని, సంగారెడ్డి నుండి మహారాష్ట్ర వరకు నిర్మించబడ్డ నాలుగు వరుసలు రోడ్డు సురేష్ షేట్కార్ ఎంపీగా ఉన్నప్పుడు మంజూరు చేయించడం జరిగిందని దాన్ని రాజపత్రం కూడా ఉందని బీబీ పటేల్ తాను మంజూరు చేసినట్టు అబద్ధపు ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు, 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న హన్మంత్ షిండే జుక్కల్ నియోజకవర్గాన్ని చేసింది ఏం లేదు అన్నారు.కావున ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా సురేష్ షేట్కార్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు తాము జుక్కల్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యేతోట అన్నారు.

**జుక్కల్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్**

తమకు గెలిపిస్తే జుక్కల్ ,నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో రెండు వేల ఎకరాల్లో పరిశ్రమలు ఏర్పాటు కృషి చేసి ఇక్కడి ప్రాంత ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని సైతం ధ్రువీకరించడం జరిగిందని జహీరాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ అన్నారు.బుధవారం నాడు జుక్కల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల ముఖ్య నాయకుల అభిమానుల సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉన్నప్పుడు నేషనల్ హైవే రోడ్డును నాలుగు వరసలగా తామే మంజూరు చేయించడం జరిగిందని దానికి సంబంధించిన రాజపత్రం తమ దగ్గర ఉందని బీజేపీ అభ్యర్థి బీబీపటేల్ రోడ్డును తామే మంజూరు చేశానని అబద్ధపు ప్రచారం నిర్వహిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు, తాము ఎంపీగా ఉన్నప్పుడు జుక్కల్ నియోజకవర్గంలో తమ సహాయ శక్తుల మేర అభివృద్ధి చేయటం జరిగిందన్నారు, తమకు ఇక్కడి సమస్యలు తెలుసని తమను గెలిపిస్తే పార్లమెంటులో ప్రజా గొంతుకనై గర్జించటమే కాకుండా పార్లమెంటులోని నియోజకవర్గాల్లో రైలు మార్గం ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందన్నారు, తమ జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయటం జరిగిందని సోనియమ్మ దయతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని షెట్కార్ అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని దీంతోపాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా రుణమాఫీ జరుగుతుందన్నారు, ప్రజలు బిజెపి కల్లబొల్లి మాటలను నమ్మకుండా బిబిపటేల్ అసలు స్వరూపాన్ని గ్రహించి ఆయనకు పక్కకు పెట్టాలన్నారు, తెలుగు భాష రాని బీబీపటేల్ గుసగుసలాడటం జరుగుతుందని ఎవ్వరి సమస్యలు కూడా పట్టించుకోరని ఎవరు కూడా తమ సమస్యలను నివేదించడానికి ఆయన ముందు పోయే ఆస్కారం లేదని అతని పీఏలే ప్రజలకు బయట నుంచి బయట పంపించడం జరుగుతుందని బడా నేతలకు,శ్రీమంతులకు మాత్రమే బీబీ పటేల్ అపాయింట్మెంట్ దొరుకుతుందని,తాను అలా కాదని 24 గంటలు ప్రజాసేవలో ఉంటానని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఏ అర్ధరాత్రి వచ్చినా తమ అందుబాటులో ఉంటానని మూడు తరాల నుండి తమ కుటుంబం ప్రజాసేవకు అంకితమై ఉంది కాబట్టి ఇక నియోజకవర్గ ప్రజలు మరోసారి తమకు అవకాశాన్ని ఇస్తే తమ రుణాన్ని చెల్లించుకుంటా అన్నారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తమకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంజీవ్ పాటిల్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్పత్వర్ వినోద్,జడ్పిటిసి భర్త దాదా రావు పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ సెట్,విటల్ పటేల్, లక్ష్మణ్ పటేల్, రాజులు సెట్,సయ్యద్ భాయి, ఇమ్రాన్ ఖాన్,విజయ్ బాబు పటేల్,అనిల్ కుమార్,లక్షట్టి సాయిలు,వాగ్మరే లక్ష్మణ్, చాకలి కృష్ణ, ఆస్పత్వర్అరుణ్ వందలాదిగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## నన్ను ఓడించారు సరే కనీసం
# ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌కు ఓటేసి గెలిపించండి



**సదాశివనగర్, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి)** 2018లో నేను అడగకున్న బ్రహ్మాండమైన మెజార్టీతో నన్ను ఎమ్మెల్యే గాగెలిపించారు అయినప్పటికీ మీ అభిమానాన్ని చూసి మీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినప్పటికిని గత ఎన్నికల్లో నన్ను ఓడించారు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని బారాసా అభ్యర్థి అనిల్ కుమార్ ను గెలిపించాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాలసురేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సదాశివనగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో ఊర చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న గ్రామ-స్తులను కలిసి మాట్లాడారు. గత ఎన్నికల్లో నన్ను ఆదరించారు కాబట్టి అధికారం చేపట్టిన అనంతరం మీ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని అది గుర్తించకుండా మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారని ఆయన అన్నారు. గ్రామానికి ఎన్ హెచ్ 44 నుంచి కుప్రియాల్ మీదుగా ధర్మారావుపేట్ మోడేగాం వరకు 10 కోట్లతో బీటీ రోడ్డు వాగులపై బ్రిడ్జిలు నిర్మించాలని ఆయన వివరించారు. అదే కాకుండా 25 లక్షలతో రైతు వేదిక నిర్మించానన్నారు. గ్రామంలో సుమారు కోటి రూపాయలతో సీసీ రోడ్లు నిర్మించానన్నారు. కాళోజి వాడి నుంచి సదాశివనగర్ వరకు వేసిన బీటీ రోడ్డు కూడా గ్రామం పక్క నుంచే వేశానని ఆయన తెలిపారు.ఎన్నడు జరగనంత అభివృద్ధి చేసిన మీరు గుర్తించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామ మహిళలు నా దగ్గరికి వచ్చి మహిళా భవనానికి నిధులు ఇవ్వాలని కోరగా వెంటనే ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేశానని ఆయన తెలిపారు. గ్రామంలో ఏ ఆపతి వచ్చినా దావకానకు వచ్చి రోగులకు మెరుగైన వైద్యం ఇప్పించడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు ఇప్పించానన్నారు.కరోనా సమయంలో నిరుపేద దళిత మహిళ ఇబ్బందులు పడుతున్నానని వాట్సప్ ద్వారా కవితక్కకు వివరించగా ఆమె ఆదేశాల మేరకు 50 వేల రూపాయల ఆర్థికసాయం చేసి ఆదుకున్నానని పేర్కొన్నారు. అయినప్పటికీ మిమ్ములను ఆదరించిన నాఆదరణను అర్థం చేసుకోలేక మోసం వాగ్దానాలకు నమ్మి కాంగ్రెస్ పార్టీ ఓటు వేశారన్నారు. గెలిచిన వ్యక్తి తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలు గడిచిన ఏ ఒక్క హామీ నైనా అమలు చేసిందా అని ప్రశ్నించారు. మహిళలకు 2500 రూపాయలు రాకపోయే రైతు బంధు లేదు రైతు పండించిన పంటకు 500,420 హామీలు ఏమయ్యా అని ప్రశ్నించాలని ఆయన సూచించారు.సరే జరిగిన తప్పు ఒకసారి నెమర-ువేసుకొని ఇప్పటికైనా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునే బారాస పార్టీ అధినేత కేసీఆర్ కు అండగా ఉండాలని ఆయన కోరారు. మాకు పింఛన్లు ఇప్పించాలని మహిళలు మరో మహిళ తను నిరుపేదనని ఏదైనా శాశ్వతంగా మేలు జరిగే పని చేయాలని కోరగా తనకు అధికారం లేదని కానీ మీ తరపున ప్రభుత్వంతో కొట్లాడి ఏ సమస్య నైనా పరిష్కారం కోసం అండగా నిలుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిపల్లి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి కమ్లి నర్సింలు, సీనియర్ నాయకులు గడీల భాస్కర్, గాదరి అశోక్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సాయ గౌడ్,జోగిని నర్సయ్య, జనార్దన్ రెడ్డి, కుమ్మరి లింగం ,ఉమర్, భూపతి రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా 138వ ప్రపంచ కార్మిక దినోత్సవం




**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 01 :** బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో 138వ, ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్దకల్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ హమాలీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండాలు ఎగరేసి ఘనంగా మేడే ని జరుపుకున్నారు.మల్దకల్ హమాలీ కార్మికుల అడ్డ దగ్గర ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు పాల్గొని మేడే జెండాలను ఎగరవేయడం జరిగింది.ఈ మేడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట్రాములు పాల్గొని, ఆంజనేయులు,నాగర్ దొడ్డి వెంకట్రాములు మాట్లాడుతూ, ప్రపంచంలో మొట్టమొదటి సారిగా 1886 లో అమెరికా చికాగో లో హే మార్కెట్ లో కార్మికులు 8గంటల పనిదినం కొరకు,వెట్టి చాకిరీ విముక్తి కై, సరైన వేతనం రెట్ల కోసం ఉద్యమిస్తే అక్కడ ఫ్యాక్టరిల యాజమాన్యం,మిలిటరీ కలసి కార్మికుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపిన వెనకడుగు వేయకుండా సమ్మె కొనసాగించారు.కొంత మంది చనిపోయిన కూడ బెదరక పోవడం తో ప్రభుత్వం యాజమాన్యం దిగొచ్చి వారి డిమాండ్లను మే 1వ,తేదిన అంగీకరించి అమలుకు నోచుకున్నారు.ఇదొక గొప్ప విజయంగా భావించిన ఒక కార్మికుడు ఎరులైపారుతున్న రక్తం లో తన తెల్ల చొక్కాను తడిపి పైకి ఎగరేయడం జరిగింది.ప్రపంచం లో మొట్ట మొదటసారి విజయం సాధించడంతో మేడే ను విజయోత్సవ దినంగా పండుగ లా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆ కార్మిక దినోత్సవం ప్రపంచ కార్మికులు కుల,మతాలకు అతీతంగా ఏకమై పోరాటం సాగించిన ఫలితంగా అనేక చట్టాలు హక్కులు సాధిస్తే నేడు బీజేపీ మోడీ ప్రభుత్వం 44చట్టాలను తొలగించి కార్మికులకు తీరని అన్యాయం చేసారన్నారు.మేడే స్ఫూర్తి తో కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ పై కార్మిక వర్గం తిరగబడి సాదించుకోవాలన్నారు.ఈ కార్యక్రంలో అధ్యక్షులు రాజు, భీమన్న ,మల్దకల్, బోరింగ్ తిమ్మప్ప, పర్శరాము, నగేష్, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో
# అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 01 :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉ ద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11,ఆఫీసు సబార్డినేట్ -09, ల్యాబ్ అటెండెంట్ -03, థియేటర్ అసిస్టెంట్ - 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్-694, ఆఫీసు సబార్డినేట్ -1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున,తుది జాబితా విడుదల,లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

◆ అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్ల సేకరణ





**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 01 :** పోస్టల్ బ్యాలెట్ వినియోగం కొరకు కలెక్టర్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లు చేశారు. పార్లమెంటు ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రభుత్వ ఉ ద్యోగులకు ఈనెల 3,4 మరియు 5వ తేదీలలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించు కొనేందుకు ఓటింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులందరూ 79 - గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో,అలాగే 80 - అలంపూర్ (ఎస్. సి.) అసెంబ్లీ సెగ్మెంట్ వారికి కలెక్టర్ కార్యాలయంలోని జి-45 జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ అర్హత గల వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి అదనంగా అవసరమైన బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సేకరించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు.బుధవారం జిల్లా కల్లెక్టర్ కార్యాలయ ఆవరణలోని గల పాత ఈవీఎం గోడౌన్ నుండి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టి ప్రతినిధుల సమక్షంలో తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అదనంగా అవసరమైన (896) బ్యాలెట్ యూనిట్లు తీసుకొని మొదటి విడత చెకింగ్ ప్రక్రియ 06 మంది ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రామ్ చందర్, తహసిల్దార్లు వెంకటేశ్వర్లు , మంజుల, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకుడు నరేష్, ఎన్నికల సిబంది, వివిధ రాజకీయ పార్టి ప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి
# షేక్షావలీని బహిష్కరించాం: జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ



**గద్వాల(ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 01 :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం విఠలాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ షేక్షావలి ఇటీవల ఒక మహిళను వేధించిన కేసులో ఉన్నందున మాజీ ఎంపీటీసీ షేక్షావల్లి ని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఒక ప్రకటనలో తెలిపింది.మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇలాంటి వారికి చోటు లేదని తెలిపారు.ఏ రాజకీయ పార్టీలో ఉన్న వ్యక్తులు ఇటువంటి కార్యకలాపాలకు పలు పడితే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోవింద్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, నాగశంకర్,తదితరులు ఉన్నారు.

### జిల్లాను బాల్య వివాహరహిత
## జిల్లాగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష






**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే01:** నారాయణపేట జిల్లా బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ధనుంజయ్ టింగల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో నారాయనపేట్ ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ చేసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలోని కౌమారదశ బాలలను గుర్తించి బడిబయట ఉన్న బాలలను పాఠశాలలో చేర్పించడం, గ్రామస్థాయిలో బాలిక గ్రూపు లు ఏర్పరిచి వారికి శిక్షణ ఇవ్వడం వారికి బాల్యవివాహాలు,బాల కార్మికులుగా మారకుండా ఉ ండేవిధంగా తయారు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. అలాగే బాలల హక్కులు, బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై అవగాహన కల్పించి బాలవివాహాల రహిత,బాల కార్మిక రహిత జిల్లాగా నారాయణపేట జిల్లా ఉండాలని చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,బచ్పన్ బచావో బాందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ అంధె వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.

### సమస్యాత్మక గ్రామాలలో
## పోలీస్ కవాతు: మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 01 (ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికలలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన ముష్టిపల్లి,సత్యవర్ గ్రామాలలో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు ఈరోజు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా, భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్సై గారు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభానికి గురిచేసిన, భయభ్రాంతులకు గురిచేసి, అల్లర్లు సృష్టించాలని చూసిన అలాంటి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ బ్యాలెట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే01:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదాంకు వచ్చిన అడిషనల్ బ్యాలెట్ యూనిట్లను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల తో కలిసి పరిశీలించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల బరిలో మొత్తం 31 మంది పోటీలో ఉండటంతో పోలింగ్ కోసం రెండు ఈవిఎం లు తప్పనిసరి కావడంతో నారాయణ పేట జిల్లాకు అదనంగా 700 బ్యాలెట్ యూనిట్లు వచ్చాయి. బుధవారం ఇక్కడి ఈవిఎం గోదా%శీ%లో అడిషనల్ బ్యాలెట్ యూనిట్లను కలెక్టర్లు పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్ల పరంగా ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులు, సిబ్బందికి కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.



## జోరుగా బిజెపి పార్టీ ఇంటింటా ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే01:** నారాయణ పేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దోరెపల్లి గ్రామంలోని హన్మ నాయక్ తండా, దేన్య నాయక్ తండా,అంబ్ర నాయక్ తండా లలో బిజెపి పార్టీ శ్రేణుల్లో బిజెపి పార్టీ కి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జిల్లా నాయకులు ఎం.వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కె.శంకర్,మండల పార్టీ ఉపధ్యక్షుడు శివరాజ్,విజయ–ంభాస్కర్ రెడ్డి,శ్రీను నాయక్, లాలూ నాయక్,బిచ్చ నాయక్,దేవేందర్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

### సిఈఐఆర్ పోర్టల్ ద్వారా
## సెల్ ఫోన్ రికవరీ చేసిన నర్వ పోలీసులు

– బాధితునికి సెల్ ఫోన్‌ను అప్పగించిన ఎస్సై కుర్మయ్య




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 01 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మఖ్తల్ మండలం భగవాన్ పల్లి గ్రామానికి చెందిన ఆశప్ప అనే వ్యక్తి సెల్ ఫోన్ ను పోగొట్టుకొని నర్వ పోలీసుల సహాయంతో సిఈఐఆర్ పోర్టల్ లో అప్లై చేయగా నర్వ పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ ను రికవరి చేయడం జరిగింది. రికవరీ చేసినటువంటి మొబైల్ ను ఎస్సై కుర్మయ్య బాధితునికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ కురుమయ్య మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ ను www.ceir.gov.in వెబ్సైట్లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఓటు వేసి హక్కుల కోసం పోరాడండి

– అమర్ రాజా వ్యతిరేకులకు అండగా ఉంటా

– నా ప్రాంత ప్రజల శ్రేయస్సు నాకు ముఖ్యం డీకే అరుణ



**మహబూబ్ నగర్ మే 1 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసి తమ హక్కుల కోసం పోరాటం చేయాలని గత 47 రోజులుగా అమర్ రాజా బ్యాటరీ కంపెనీకి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి మద్దతుగా నిలుస్తానని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి డీ.కే అరుణ హామీ ఇచ్చారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎదిరా గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి నిరసన దీక్ష శిబిరం వద్దకు వెళ్లి తన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యం వల్ల తమ తమ పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని 47 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న వారు నిరసన కార్యక్రమాలను నిలిపివేయాలని గ్రామస్తులను కోరారు. భూముల సేకరణ సందర్భంలో తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఇక్కడి ప్రాంత ప్రజలు ఒప్పుకోకున్నా కంపెనీ ఏర్పాటుకు అనుకూలంగా అనుమతి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తీవ్ర స్థాయిలో ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చినా అమర్ రాజా బ్యాటరీ కంపెనీకి ఎందుకు అనుమతులు మంజూరు చేశారని కాలుష్యం వెదజల్లకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలి సూచించిందని కంపెనీ ఏర్పాటుకు అనుమతి ఇచ్చిందా లేదా..? అని ఆమే ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమర్ రాజా కంపెనీకి వ్యతిరేకంగా ఎలాంటి హామీలు వాగ్దానాలు ఇవ్వలేను అని అన్నారు. కంపెనీ ప్రతినిధులను మీ ముందు కూర్చో బెట్టి మాట్లడి మీ అనుమానాలను నివృత్తి అయ్యేందుకు కృషి చేస్తామని అన్నారు.

**మీ వెంబడే వుంటా.. దీక్ష విరమించండి**

నా ప్రజలు నా ప్రాంత ప్రజల శ్రేయస్సు కోరుతున్నా దీక్షలు విరమించండి రానున్నది బిజేపి ప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోని న్యాయం చేస్తాను మీకు బ్యాటరీ కంపెనీ ఎర్పాటు వల్ల ప్రజలకు నష్టం జరిగితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రాఘవ, తోకల నాగరాజు, శివకుమార్ గౌడ్, అమర్ రాజా బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ బారియర్ ఫెన్సింగ్‌ను

# ద్విచక్ర వాహనంతో ఢీ కొని వ్యక్తి మృతి



**పరిగి, మే 01: (ప్రజా జ్యోతి)** పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చాకలి దశరథ్ బుధవారం తన గ్రామం నుండి పని నిమిత్తం ద్విచక్ర వాహనం పై పరిగి వెళ్లుచుండగా పరిగి పోలీస్ స్టేషను పరిధిలోని చింతల్ చెరువు మలుపు వద్ద తన వాహనాన్ని అజాగ్రత్తగా నడిపడంతో రోడ్డు ప్రక్కన రోడ్ బారియర్ ఫెన్సింగ్ (ఇనుప రేలింగు) ను ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో దశరథ్ ముఖానికి ఎడమవైపు, చాతి భాగంలో బలమైన గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న గ్రామస్థులు చూసి దశరథ్ ను పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించివారని, ఈ విషయం గ్రామస్తుల ద్వారా దశరథ్ భార్య కు తెలియగా ఆమె వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి వచ్చి చూడగా అప్పటికీ ఆమె భర్త దశరథ్ మరణించాడని డాక్టర్ నిర్ధారించారు అని తెలిపింది. ఈ ప్రమాదం పై తగు చట్టరిత్యా చర్య తీసుకోగలరని మృతుడి భార్య మణెమ్మ పరిగి పోలీస్ స్టేషను లో ఫిర్యాదు చేసినట్లు పరిగి ఎస్ఐ యం. సంతోష్ కమార్ తెలిపారు.

# కుల వృత్తుల వారిని అన్ని విధాలా ఆదుకుంటాం

– మట్టి కుండలు తయారీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



**తాండూర్ మే 1 ప్రజా జ్యోతి :-** లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మండలం దస్తగిరి పేట్ గ్రామంలో స్థానిక నాయకులు వడ్డే శ్రీనివాస్ పలువురుతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురితో మాట్లాడిన ఎమ్మెల్యే కుమ్మరి వారు చేస్తున్న మట్టికుండల తయారీ విధానం పై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆసక్తిగా చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల లోక్ సభ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి పోటీలో ఉన్నట్లు వివరించారు. ఈనెల 13న జరిగే లోక్ సభ సాధారణ ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి పార్లమెంటు సభ్యుడిగా గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి గౌడ్,పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు, ఎస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుతున్నారు

– వీరశైన సమాజం ఆత్మీయ సమ్మేళనంలో కొండా విశ్వేశ్వర రెడ్డి





**తాండూర్ మే 1 ప్రజా జ్యోతి :-** ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను నన్ను ఆదరించండి ఆశీర్వదించండి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మీకు అండగా ఉంటానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి వీరశైన సమాజం ఆత్మీయ సమ్మేళనంలో అభయమిచ్చారు. రాజకీయమంటే దాచుకోవడం, దోచుకోవడం కాదని చేవెళ్ల నియోజకవర్గ ప్రజానీకానికి కేంద్రంలోని బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరి విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పరి రమేష్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ , మల్లేశ్ , పట్టణ అధ్యక్షుడు మల్లేశం, బొప్పి శ్రీహరి, అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ గెలుపే లక్ష్యంగా భాజపా నాయకుల ఇంటింటి ప్రచారం



**కొడంగల్ మే 01 ప్రజా జ్యోతి న్యూస్** భారతీయ జనతా పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మ కొడంగల్ భాజపా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ఉపాధి కూలీలతో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా దేశంలోని ప్రజలకు ఇప్పటివరకు ఏ పథకాలు అందుతున్నాయి , రేపటి ఎన్నికల్లో భాజపా గెలిస్తే ఏ ఏ పథకాలు అమలవుతాయని వివరిస్తూ దేశం బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ తమ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేస్తూ ప్రజలను భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్ , కొడంగల్ టౌన్ అధ్యక్షుడు గంటి సర్వేశ్ , కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీశైలం , బీజేవైఎం మండల అధ్యక్షుడు రామకృష్ణ, మరియు భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలం తెచ్చిన కరువు కాదు ఇది.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

– తెలంగాణాలో మళ్ళీ కేసీఆర్ హవా మొదలైంది

– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్

– కేసీఆర్ వస్తేనే ప్రజలకు శ్రీరామ రక్ష అని నమ్ముతున్నారు

– మాజీ ఎంపీటీసీ వడ్డే బాలయ్య

– సిద్ధాపూర్‌లో జోరుగా ఇంటింటా ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ శ్రేణులు



**కొత్తూరు మే 01 (ప్రజా జ్యోతి)** కాలం తెచ్చిన కరువు కాదు ఇది.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ వడ్డే బాలయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారానికి మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ శ్రీకారం చుట్టారు.బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలువార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన సందర్భంగా హారతి పల్లాలతో మహిళలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్,బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అనీ,వారి సిద్ధాంతాలను రాద్ధాంతాలను ప్రజలు గమించారని అన్నారు. కాంగ్రెస్,బీజేపీ లోపాయకారి ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయన్న బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.బీజేపీ వ్యాపారస్తుల పార్టీ అన్న ఆయన,ప్రజలను మరింత బీద వాళ్ళను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని వారు విమర్శించారు.ప్రజల్లో సెంటిమెంటు రగిల్చి పబ్బం గడిపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు.ప్రజలని ఆకలితో ఉంచాలనే దుర్మార్గమైన సిద్ధాంతం కోసం బీజేపీ పని చేస్తుందని మండి పడ్డారు.నోటీసుల డ్రామాతో మోడీతో రేవంత్ లోపాయికారి అవగాహన ఒప్పంద్దం బయటపడిందన్నారు.ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు.బీజేపీ కి రేవంత్ తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి,కళ్లెం నరసింహారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంపుల నరసింహ గౌడ్,మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగ గళ్ళ శివకుమార్,విలేజ్ ప్రెసిడెంట్ రెడ్డియా నాయక్ పీఎస్ఎస్ వైస్ చైర్మన్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల భీమయ్య,యువ నాయకుడు నరేందర్ రెడ్డి,వడ్డే మహేష్, మాజీ విలేజ్ ప్రెసిడెంట్ గుని మహేష్ష ,జంబరికుమార్, ధర్మ, శరత్, నరసింహ నాయక్, పుల్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేబీసీలో వాటా కొనుగోలు చేసిన మినర్వా వెంచర్స్

**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) :** అమెరికాకు చెందిన మినర్వా వెంచర్స్ ఫండ్ నిర్మాణ, రియల్ ఎస్టేట్ అభివృద్ధి రంగంలో ప్రముఖ సంస్థ అయిన కేబీసీ గ్లోబల్ లిమిటెడ్(గతంలో కర్దా కన్స్ ట్రక్షన్ లిమిటెడ్) బీఎస్ఈ వాటాను కొనుగోలు చేసినట్లు కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ నరేష్ కర్దా బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ వృద్ధి పథంపై ఆయన మాట్లాడుతూ కర్దా కన్స్ ట్రక్షన్ లిమిటెడ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ ల్యాండ్ స్కేప్ లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న అవకాశాలపై ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. తమ వ్యూహాత్మక చొరవలు, బలమైన ప్రాజెక్టుల పోర్ట్ఫోలియో, విస్తరణపై స్పష్టమైన దృష్టి కలిగి ఉన్నామన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే కార్మిక రంగం అభివృద్ధి

## – ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## – పటాన్‌చెరులో ఘనంగా మే డే వేడుకలు



ప్రజాజ్యోతి/పటాన్ చెరు (మే02) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే కార్మిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతో పాటు, వేలాది పరిశ్రమలు స్థాపించి లక్షలాదిమందికి ఉద్యోగాలు అందించారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని.. బి ఆర్ టి యు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసియాలనే అతి పెద్ద పారిశ్రామిక వాడగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వేలాది మంది కార్మికులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో వేలాదిమంది స్థానిక కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు.. పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందాలను అందించామని తెలిపారు. భవిష్యత్తులోను కార్మికుల కు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నర్రా బిక్షపతి, గూడెం మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించండి సిపిఎంను గెలిపించండి

## – సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి

## – మున్సిపాలిటీలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం, మే 01 (ప్రజాజ్యోతి): ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో పరిధిలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్, లేబర్ అడ్డా, ఆటో ట్రాన్స్ పోర్ట్, మార్కెట్ యార్డ్, పండ్ల డబ్బాల వద్ద ఇతర పలు కేంద్రాలలో జెండా ఎగర వేసి అనంతరం పాషానరహరి కార్యాలయంలో సభ నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర కార్య దర్శి జయలక్ష్మి మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం భారతదేశం లౌకిక ప్రజాతంత్ర దేశమనే విషయాన్ని మర్చిపోయి దేశాన్ని మతోన్మాదం వైపు నడిపిస్తు కులమత ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి దురహంకార ధోరణులు పెంచి పోషిస్తుందన్నారు. ఎనిమిది గంటల పని దినం రద్దు చేసి 12 గంటల పదినాన్ని ప్రవేశపెట్టి యాజమానులకు మేలు చేసేందుకు కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చిందని అన్నారు. యజమానులకనుగుణంగా చట్టాలను మార్చి కార్మిక వర్గాలపై పని భారం పెంచుతుందన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు, ఇన్సూరెన్స్. ఉద్యోగ భద్రత. 8 గంటల పని దినంతో పాటు ఈ ప్రాంత కార్మికుల సంక్షేమం కోసం కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కార్మికుల పక్షాన నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాటం చేసే నాయకులు ఎండి జాంగీర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు. జంగయ్య. సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి స్వప్న, జానవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పురుషోత్తం, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ శంకర్, రైతు సంఘం మండల కార్యదర్శి సిహెచ్ ముసలయ్య. మున్సిపల్ సిఐటియు కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ, మండల కన్వీనర్ బుగ్గరాములు, బి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యన్ని కూనీ చేస్తున్న

# కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

## – సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



బాలానగర్, మే 01 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలలో మరియు పలు బస్తీల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోర్టు లను తెచ్చి బడా కార్పొరేట్ యాజమాన్యాలకు కొమ్ము కాస్తూ శ్రమ దోపిడీ దొంగలకు అండగా ఉంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే 'మే డే' అమరవీరులకు నిజమైన నివాళి అన్నారు. దేశంలో నిరుద్యోగం ఎప్పుడు లేనట్లు పెరిగిందని, వారి ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారమే కాదు కరోన కాలంలో పీఎం నిధి ఫండ్ లక్షల కోట్లు మాయం చేశారు. దేశం మొత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే కోట్లు మాయం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ రంగ సంస్థలకు బడా కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి బీజేపీతో ప్రమాదం వచ్చేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనర్సయ్య, శ్రీధర్, రాజులు, పి. శంకర్, చైతన్యరెడ్డి, నగేష్ సతీష్, సుగుణ, ఆనంద్, స్వామి, భాష, లేజర్, జగన్, మోహన్ రావు, మల్లేష్, లక్ష్మి, హరిదాస్, సుధాకర్, సునీల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు శ్రమిస్తేనే పెట్టుబడిదారులు సంపదను పోగేస్తున్నారు

## – సిపిఎం జిల్లా కార్యదర్శి కాడిగాళ్ళ భాస్కర్

## – చట్టసభల్లోకి కమ్యూనిస్టులను పంపితేనే కార్మికులకు న్యాయం

## – కార్మికుల శ్రమ వలన వచ్చే అదనపు విలువ పంపిణీ జరగాల్సిందే

## – పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

## – సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## – సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కృష్ణ అధ్యక్షతన సభ




ఇబ్రహీంపట్నం, మే 01 (ప్రజాజ్యోతి): మేడే ను పురస్కరించుకొని తుర్క యంజాల్ మున్సిపల్ పరిధిలోని కోహెడ, తొర్రూరు, మునగనూర్, బ్రాహ్మణపల్లి, ఇంజాపూర్, కమ్మగూడ, రాగన్నగూడ మరియు తుర్కయాంజాల్ గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాలు మరియు పరిశ్రమల కార్మికులు పెద్ద ఎత్తున జెండాలు ఎగరవేసి మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుర్కయాంజాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి రొక్కం సత్తిరెడ్డి కళ్యాణ మండపం వరకు కార్మికులు ఉద్యోగులతో భారీ ప్రదర్శన నిర్వహించి హాల్ ముందు జెండావిష్కరణ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని కార్మికుల ద్వారా వొచ్చే అదనపు విలువ సంపద కార్మికులకు పంపిణీ జరగాల్సిందేనని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని, పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మత ఉన్మాద బిజెపినీ ఓడించాలనీ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్న ఎర్రజెండా ముద్దు బిడ్డ సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని చట్ట సభల్లోకి కమ్యూనిస్తులను పంపితేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ సీఐటీయూ నాయకులు ఎం. సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, అడ్వకేట్ కె. అరుణ్ కుమార్, నాయకులు భాస్కర్, శారద, బీరప్ప, బాల్ రాజ్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కార్మికులకు మేడే

# శుభాకాంక్షలు తెలిపిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) : అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి కార్మికులకు కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శాలువా సన్మానించారు. హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక మేడే కార్మిక సోదర సోదరిమణులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజులకొద్దీ దోచుకున్న సమయంలో మేము మనుషులమే మా శక్తికి కూడా పరిమితులు ఉంటాయని, ఈ చాకిరి మేము చేయలేమని పనిముట్లు క్రింద పడేసి 8 గంటల పని దినం కోసం పోరాటాలు చేశారని, చివరకు ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యాజించడం కార్మిక వర్గ పోరాటానికి నిదర్శనమని అన్నారు. 1923 లో మొదటిసారిగా భారత దేశంలో మేడే పాటించడం జరిగినదని, దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించే కార్మికులే ఈ దేశానికి పట్టుకొమ్ములని, తమ కష్టముతో సమాజ సంపదను పెంచేది కార్మికులేనని, శ్రామికులు తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్, అంజి , పులగం సుబ్బు, సత్య సాయి, గుణశేఖర్, నవీన్, మోటిపల్లి శివ, మారుతి, చిన్నందేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం

## రంజిత్ రెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలి

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంజిత్ రెడ్డి తనయుడు గడ్డం ఆర్యన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ వాసులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, గిరి ప్రసాద్ రెడ్డి, సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భాస్కర్, లింగయ్య, యాదవ రెడ్డి, నాగేష్‌గౌడ్, జఫ్ఫార్ హుస్సేన్, యాదగిరి, స్కూల్ శ్రీను, లంబ శ్రీను, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, షఫీ, మహేష్, వాలి నాగేశ్వరరావు, రాజు, పాషా, వాలి, చంద్రశేఖర్, ఫిలిప్, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

– సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య

– ఆయా గ్రామాల్లో ఘనంగా మేడే ఉత్సవాలు



**యాచారం, మే 01 (ప్రజాజ్యోతి):** మేడే ను పురస్కరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నంది వనపర్తి, కుర్మిద్ద, అయ్యవారి గూడెం, సింగారంతోపాటు మాల్ లో ఉపాధి కూలీల వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసిందని అన్నారు. ఆనాడు పోరాడి సాధించుకున్న 8 గంటల పనిని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మళ్ళీ పెంచిందన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం ప్రతి కార్మికునికి రూ. 24 వేలు ఇవ్వాలని చట్టం చెబుతున్నా బిజెపి ప్రభుత్వం మాత్రం అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగానికి దారాదత్తం చేస్తు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తుందన్నారు. హక్కుల రక్షణ కోసం భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీని ఓడించాలన్నారు. కార్యక్రమంలో సీరియల్ నాయకులు ఏం జంగయ్య సురేష్ ఇతరులు ఉన్నారు.

## జూనియర్ జడ్జి పరీక్షల్లో న్యాయం చేయాలి

– సెక్రటరీ తిరుపతికి జక్కుల వంశీకృష్ణ వినతి



హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) : జూనియర్ సివిల్ జడ్జి పరీక్ష రాసే బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్(టిజెఎఎ) రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జి జేసీజే పరీక్ష ప్రస్తుత నోటిఫికేషన్ బీసీ అభ్యర్థులకు వ్రాత పరీక్ష, వైవా-వోస్ కనీస కట్-ఆఫ్ మార్కుల రిజర్వేషన్ లేకుండా నియమాలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం నియమ నిబంధనలను సవరించి సామాజిక న్యాయం చేయాలని కోరుతూ లా సెక్రటరీ ఆర్.తిరుపతికి వినతి పత్రం అందజేసినట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

– పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

– కార్మికులు నిరంతరం హక్కుల కోసం పోరాటం చేయాలి

– ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి అన్నారు. 138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధ వారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ చేవెళ్ల మండల సమితి మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు అదేవిధంగా అనెక్స్ గ్లాస్ కంపెనీ దగ్గర ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వద్ద సత్యనారాయణ కార్మికులతో కలిసి ఏఐటియుసి జండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 24 గంటల పని విధానం పోయి ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులు పోరాడి సాధించుకున్నదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన దోపిడీ మొదలు పెట్టాడని కార్మికులను బానిసలుగా చేసే చట్టాలను తీసుకువస్తున్నాడని కార్మికులు స్వాతంత్రం రాక ముందే బ్రిటిష్ కాలంలోనే 44 రకాల చట్టాలను పోరాడి సాధించుకున్నారని మోడీ వచ్చిన తర్వాత పెట్టుబడిదారికి తలొగ్గి నాలుగు కోడలుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు 100% పెరిగాయని పేదవాడు ఇంకా పేదవాడుగా మారిపోయాడని ధనవంతులు ఇంకా ధనవంతులుగా మారిపోయారని ఆదాని అంబానీ ఆస్తులు కొన్ని వందల రెట్లు పెరిగిపోయాయని మోడీ ప్రభుత్వం బడా బాబులు బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్లరూపాయలను మాఫీ చేసిందని అదేవిధంగా రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని పేదరికం నాలుగు శాతం పెరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి హక్కుల కోసం సమ-రశీల పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం ప్రబు లింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బి సుభాన్ రెడ్డి, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య, మండల కార్యదర్శి ఎం సత్తి రెడ్డి, సహాయ కార్యదర్శి ఎం డి మక్బూల్ , ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, మండల కార్యదర్శి దప్పు శివయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వద్ద మంజుల, మండల ఏఐటీయూసీ నాయకుడు యాదగిరి, ఆనందం, మురళి, లలిత, సుగుణమ్మ యాదమ్మ, రమాదేవి, బికెసి నాయకుడు శ్రీనివాస్ కార్మికులు మాధవరెడ్డి, ఇంద్రారెడ్డి, సూరి, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, రంజిత్ మల్లారెడ్డి, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేకేఆర్ 'ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్టు' సేవలు అభినందనీయం

– ఆల్ ఇండియా విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ సగరపు ప్రసాద్

**హైదరాబాద్, మే 01 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ కేకేఆర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేద విద్యార్థులకు 8వ తరగతి నుండి ఇంటర్ ఐదేళ్ల బ్యాంకు లోన్స్ ద్వారా ప్రతి పేద విద్యార్థికి అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని ఆల్ ఇండియా విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ ప్రసాద్ సగరపు అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు నిరుపేదలకు నిరుపేద విద్యార్థులకు ఇలాంటి స్కీంలు దేశంలో ఏ విద్య సంస్థ కూడా పెట్టలేదని ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న డాక్టర్ కేకేఆర్ చైర్మన్ కోసరాజు కోటేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ఉపయోగించు కోవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.



# కార్మికుల చెమట చుక్క దేశ సంపద

- కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి
- మే డే స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలి
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - కార్మికుల ఆత్మగౌరవానికి ప్రతీక మే డే
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

మే డే సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాట్కో పరిశ్రమలో జండా ఆవిష్కరణ



**నందిగామ, మే 01(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తూరు లోని నాట్కో పరిశ్రమలో కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా అందరికీ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల కర్షకుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని వారి అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. కార్మికులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మేడే అనేది కార్మీక వర్గానికి అత్మగౌరవం, పవిత్ర పండుగ వంటిదని అన్నారు. ప్రపంచంలో ఎన్ని మార్పులు వచ్చినా ఎంత అభివృద్ధి చెందినా కార్మీకులు, కర్షకులు, వృత్తిదారులు లేని సమాజాన్ని ఎవరు ఊహించలేరన్నారు. ఈ సందర్భంగా శ్రమజీవుల కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాల రాస్తుంది

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్
- సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలి



**ఇబ్రహీంపట్నం, మే 01 (ప్రజాజ్యోతి):** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మంచాల మండల లో పలుగ్రామాల్లో మే డే ను నిర్వహించారు. బండ లేమూర్ లో సీపీఎం బోవనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్, చెన్నారెడ్డి గూడ , చిట్టపుర్ లో చంద్రమోహన్, తిప్పా యి గూడ, జపాల్, రంగా పూర్, లోయాపల్లి గ్రామాల్లో సి ఐ టీ యూ నాయకులు జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల రక్తతర్పనంతో వచ్చిందే మే డే అని అన్నారు.కార్మికులకు విముక్తి చెందిన రోజే మేడే అని కానీ కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను, చట్టాలను కాల రాసిందని అన్నారు. 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. సీఐటీయూ నిరంతరం కార్మికుల పక్షాన నిలిచి పోరాటాలు చేస్తుందని చెప్పారు. కార్మికుల సమస్యలపై పార్లమెంట్ లో మాట్లాడే వ్యక్తులకే ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి నీ ఓడించాలన్నారు. ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాండు, సి ఐ టీ యూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, నాయకులు జంగయ్య, శేఖర్, మాధవి, అలివేలు, సరిత, అంజయ్య, చెన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో టిఆర్ఎస్‌కు పెద్ద షాక్

- కాంగ్రెస్ పార్టీలో జేరిన టిఆర్ఎస్ నాయకులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్



**శేరిలింగంపల్లి, మే01(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన చందనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు దొంతి.లక్ష్మీనారాయణ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు కరుణాకర్ గౌడ్,రామచందర్,లక్ష్మ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి .జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలపై ఆహ్వానితులై కాంగ్రెస్ పార్టీ పలు అభివృద్ధి పనులు చేస్తుందని నమ్మకముతో వారు కాంగ్రెస్ పార్టీలో చేరమని తెలిపారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# హస్తం పేదల నేస్తం

- హస్తం గుర్తుకు ఓటు వేసి వంశీ చందర్ రెడ్డిని గెలిపించండి
- కొత్తూరు ఇంచార్జ్, కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
- ఇమ్ముల నర్వలో జోరుగా ఇంటింటా ప్రచారం



**కొత్తూరు మే 01 (ప్రజా జ్యోతి)** హస్తం పేదల నేస్తం అని హస్తం గుర్తుకే ఓటేసి వంశి చందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కేశంపేట్ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.బుధవారం వంశి చందర్ రెడ్డి రెడ్డి గెలుపు కోసం కొత్తూరు మండలంలోని ఇమ్ముల నర్వలో గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలమూరులో వంశీచందర్ రెడ్డి గెలుపు ఖాయమని వంద రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలే వంశి చందర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు.ప్రతి కార్యకర్త వంశి చందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి అని అన్నారు.పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియపరచాలన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వంశి చందర్ రెడ్డిని గెలిపిస్తే పాలమూరు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్,కాజు,సిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర, స్వర్ణ వ్యాపారంలో సరికొత్త ఒరవడితో మహిళా లోకాన్ని మైమరిపిస్తున్న చెన్నై షాపింగ్ మాల్

- అతి తక్కువ వీఏ చార్జీలతో అంతర్జాతీయ అద్వితీయమైన డిజైన్లతో బంగారం మీ సొంతం చేసుకోవచ్చు
- యాంకర్ సుమ రాజీవ్ కనకాల

**కూకట్‌పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** గత 20 ఏళ్లుగా వస్త్ర, స్వర్ణ వ్యాపారంలో సరికొత్త ఒరవడితో మహిళా లోకాన్ని మైమరిపించి యువతరాన్ని ఉర్రూతలూగించి ఫ్యాషన్ ప్రపంచంలో ఎన్నో సంచలనాలకు కారణమైన చెన్నై షాపింగ్ మాల్ ఇప్పుడు నూతన ఉత్సాహంతో, ఇప్పటి పోటీ ప్రపంచంలో సరికొత్త తరం నాయకత్వంలో కస్టమర్లకు అతి తక్కువ ధరలకే బంగారం అందించే మంచి ఉద్దేశ్యంతో సొంత తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అద్వితీయమైన డిజైన్లతో అతి తక్కువ వీ.ఏ చార్జీలతో బంగారం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి చెన్నై షాపింగ్ మాల్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ సుమ కనకాల ముఖ్య అధిధిగా హాజరై మాట్లాడుతూ వీ.ఏ చార్జీలు 11% మాత్రమే అంతకుమించి ఉండదనీ, ఇక్కడ నిజంగా, నిజాయితీగా వి.ఏ చార్జీలు 11% మాత్రమే, వి.ఏ చార్జీలు 1% నుండి 11% వరకు మాత్రమే అన్నారు. ఇది దాటి .1% ఎక్కువ అయినా మీరు కొనాలి అనుకున్న బంగారం ఫ్రీగా మీ ఇంటికి తీసుకెళ్లవచ్చు, ఇదిసతోషించదగ్గ విషయం అని అన్నారు. కానీ ఈ సంతోషం ఇక్కడితో ఆగట్లేదు ఈ అక్షయ తృతీయకు మన ఆనందాన్ని రెట్టింపు చేయడానికి 11 % కాదు కేవలం 8% వీ.ఎ చార్జీలతో మీ అక్షయ తృతీయ కు బంగారం ఈ అక్షయ తృతీయకు బంగారం మీ ఇంటికి తీసుకెళ్లవచ్చు, ఎలాంటి షరతులు లేకుండా ఫ్లాట్ 8% వి. ఏ చార్జీలు మాత్రమే వర్తిస్తాయని అన్నారు. అంతేకాకుండా డైమండ్ క్యారెట్ ధర కేవలం 52000 మాత్రమే, దాంతోపాటు అడ్వాన్స్ బుకింగ్ లో భాగంగా ఆభరణం ధరలో 10% చెల్లించి బుకింగ్ రోజు ధర - అక్షయ తృతీయ రోజు ధరలలో ఏది తక్కువైతే అ ధరకే బంగారం సొంతం చేసుకోవచ్చని చెన్నై షాపింగ్ మాల్ ఎం.డి లు వెంకట్, శశిధర్ లు తెలిపారు.



# కారే కావాలి మళ్లీ కెసిఆర్ సారే రావాలి

- చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిద్దాం
- చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్
- కమ్మేట, గొల్ల గూడ, కమ్మేట ఎక్స్ రోడ్‌లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం





**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసినా మళ్లీ కారేకావాలని కెసిఆర్ సారు మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు లక్ష్యంగా చేవెళ్ల మండల పరిధిలోని కమ్మేట, మాజీ సర్పంచ్ రాజు, మండల కార్యదర్శి పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, గొల్ల గూడ, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి పాల్గొని గడప గడపకు తిరుగుతూ బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాసాని ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలం అయిందని నీటి కొరత కరెంటు కొరత మళ్లీ పునరావృతం చేస్తున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో 24 గంటల కరెంటు ఉండేదని గ్రామాలలో ఎప్పుడు మిషన్ భగీరథ నీళ్లు వచ్చేయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు నీటి ఎద్దడి కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరిచిపోయింది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ బిజెపి ఎంపీ అభ్యర్థులకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చిందని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీ గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తే ప్రజలు ఆరు గ్యారెంటీ ల గురించి నిలదీస్తున్నారని అన్నారు. కెసిఆర్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అనేక సంక్షేమ పథకాలను పొందారని అన్నారు. మళ్లీ కారే రావాలని సారే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చేవెళ్ల పార్లమెంట్లో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, చందు, మాజీ సర్పంచులు, అంజన్ గౌడ్, కేసారం శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నర్సింలు, శేరి రాజు, దండు సత్యం, ఎల్లయ్య, రాజు మాజీ డైరెక్టర్ బుర్ల మహేష్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, మద్దెల చింటు, బ్యాగారి నర్సింలు, రాం ప్రసాద్, టిఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, కుమార్ మహేందర్, ప్రశాంత్, భాస్కర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, ఇనాయత్, నవీన్, చాకలి రవీందర్, పల్గుట్ట శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్, జనార్ధన్, అశోక్, విజయ్, నరసింహారెడ్డి, మహమ్మద్ విజయ్, యాదయ్య, నరేష్ ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఈటెల రాజేందర్

**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి )** మల్కాజ్గిరి పార్లమెంట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్,129 సూరారం డివిజన్ ల లో శ్రీ కృష్ణ నగర్, సంజయ్ గాంధీ నగర్, మార్కండేయ నగర్, నెహ్రూ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి దేవభూమి నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని తదుపరి ఉషోదయ కాలనీ లో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో నూతనంగా బీజేపీ లో కి చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ మరియు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి ఈ కార్యక్రమం లో డా.ఎస్.మల్లారెడ్డి, రావుల శేషగిరి,వేంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, బక్క శంకర్ రెడ్డి, శేఖర్ యాదవ్,కట్ట కుమార్,సురేష్ గౌడ్, దుర్యోదన్ రావు, పన్నా రెడ్డి, సాయి ప్రతాప్,నార్లకంటి దుర్గయ్య, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యం

- ప్రజా నేత రంజిత్ రెడ్డిని గెలిపించండి - చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి
- పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల మండలం సింగప్పగూడ రామన్నగూడ కందవాడ పలుగుట్ట గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అన్నారు. మోడీ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించలేదని నవోదయ పాఠశాలలను మంజూరు చేయలేదని, విభజన సమయంలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలులో విఫలం చెందిందన్నారు. ఏం చేశారో తెలంగాణ ప్రజలను చెప్పి ఓట్లు అడగాలన్నారు. మత రాజకీయాలు బందు చేయాలన్నారు. ప్రజల మనిషిగా ప్రజా నేతగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించే నేత రంజిత్ రెడ్డి అని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలంతా రంజిత్ రెడ్డి గెలిపి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కార్యదర్శి గోనే సరిత ప్రతాపరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పాండు యాదవ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, మాజీ సర్పంచులు మల్లేష్, పడాల ప్రభాకర్, వెంకటేష్ గుప్తా, జాంగిర్, పిఏసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, అత్తిలి రవీందర్ రెడ్డి, మద్దెల జంగయ్య, యాదగిరి, మాణిక్యం, నరేందర్ గౌడ్, ప్రవీణ్, సాయి రెడ్డి, శ్యామ్, దుర్గాప్రసాద్, మదన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు విద్వేష విభజన రాజకీయాలను ఓడించండి

- జాగో తెలంగాణ
- దేశ సంపదను అంబానీ ఆదానీలకు కట్టబెడుతున్న బిజెపిని ఓడించాలన్న జాగో



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** బహిరంగంగా రాజ్యాంగాన్ని మానవ హక్కులను అపహస్యం చేస్తున్న పార్టీలను ఎన్నికల్లో ఓడించండి అంటూ టీఎస్ డీఎఫ్ చేవెళ్ళకు చేరింది. చేవెళ్ల పార్లమెంటు కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్యాంగం మార్పిడికి జరుగుతున్న కుట్ర ఆదివాసుల జల్ జంగల్ జమీన్ అంబానీ అదానీలకు కట్టబెడుతున్న దేశ సంపద, గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్నం పెట్టే రైతుకు నల్ల చట్టాలు ఎందుకని విభజన చట్టాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయాలను దేశంలో మహిళలపై హింసి, ఎలక్ట్రోల్ బాండ్లతో జరుగుతున్న దోపిడీ, రిజర్వేషన్ల రద్దు అంశాలపై మేలుకో తెలంగాణ ప్రజానికమంటూ... జాగో మేధావులు ప్రసంగించారు.ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ... ఊదలగొట్టిన మోడీ ప్రభుత్వం ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ఎలక్ట్రోరల్ బాండ్ రూపంలో వేల కోట్ల రూపాయలు పార్టీ ఫండ్ తీసుకుని, కల్తీ మందులు అమ్ముకొమ్మని కంపెనీలకు అనుమతి ఇచ్చిన బిజెపిని ఓడించాలన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష ప్రభుత్వాలను అక్రమంగా పడగొట్టిన బిజెపి పార్టీని ఓడించాలన్నారు. విదేశీ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని తెచ్చి 35 కోట్ల కుటుంబాలకు 15 లక్షలు ఇస్తామని మోడీ మోసం చేసిందన్నారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల పని దొరికే ఉపాధి హామీకి బడ్జెట్ లో కోత విధించి పేదలు పుట్ట కొడుతున్న బిజెపిని ఓడించాలన్నారు. బీసీ కుల గణనను వ్యతిరేకిస్తూ... 75 కోట్ల బీసీలకు అన్యాయం చేస్తున్న పార్టీని ఓడించాలన్నారు. సిబిఐ,ఈడి, ఐటి సంస్థలతో బెదిరించి ప్రతిపక్ష నాయకుల తమ పార్టీలో చేర్చుకుంటున్న ప్రభుత్వానికి ఓటెయొద్దన్నారు. అన్నగారిన వర్గాల రిజర్వేషన్లు తొలగిస్తున్న పార్టీలు ఓడించాలన్నారు. రెండు శాతం పేదలున్న ఆధిపత్య కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి 50 శాతం ఉన్న బీసీలకు 27 శాతంకు మించకుండా కుట్ర చేస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. అంబానీ అదానీ లాంటి కుబేరులకు 16 లక్షల కోట్ల బ్యాంకు రుణాలు మాఫీ చేసి దేశానికి తిండి పెట్టే రైతన్నకు గిట్టుబాటు ధర ఇవ్వక అంబానీ అదానీలకు ఊడిగం చేస్తూ... మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతు నడ్డి విరిసిన బిజెపి పార్టీని ఓడించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి లక్షల కోట్ల రూపాయల పన్నుల రూపంలో వసూలు చేసి రాష్ట్రంలో ఒక బడి హాస్పిటల్ కట్టని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ ప్రతి సంవత్సరం తగ్గిస్తు ఓడరేవులు విమానాశ్రయాలు బొగ్గు గనులు ప్రభుత్వ ఆస్తులు అంబానీ ఆదానికి కట్టబెట్టిన పార్టీని ఓడించాలన్నారు. విభజన చట్టాలలోని హామీలు కాజీపేట రైల్వే కోచ్ బయ్యారం ఉక్కు కంపెనీని స్థాపించక తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఆదివాసీల "జల్,జంగల్,జమిన్" అంబానీ ఆదాని బడా బాబులకు కట్టబెడుతున్న పార్టీని ఓడించాలన్నారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు జరిగిన నోరు మెదపని పార్టీలను ఓడించాలన్నారు. అంబేద్కర్ కూడలిలో ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ పాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించాం

– కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు

– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**కూకట్‌పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ పాలించిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల ఫలితమే నేడు ఓల్డ్ బోయిన్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వేలాదిగా వచ్చి భారీ ర్యాలీలో పాల్గొన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో 5000 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పది సంవత్సరాల లో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ ఫలాలు, నియోజకవర్గంలో ఒక వైపు ఫ్లై ఓవర్లు ,మరోవైపు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేసి ఇంటింటికి మంచినీటి అందించిన ఘనత కేసీఅర్ ప్రభుత్వంనికే దక్కుతుంది అన్నారు. ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి చేయడం పట్లనే అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి 70 వేల పైచిలుకు ఓట్లతో గెలిచిందన్నారు. గత నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కు లేదని తెలంగాణ రాష్ట్రం ప్రజల పట్ల పోరాడే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపురి రాజు , కార్పొరేటర్ మొత్తం నరసింహ యాదవ్, ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్ ఇజాజ్, కర్రే లావణ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మరోసారి మోది ప్రభుత్వమే

– ఈటెల రాజేందర్

– కూకట్‌పల్లిలో బిజెపి విజయ సంకల్ప బైక్ ర్యాలీ

– ఈటెలకు మద్దతుగా భారి బైక్ ర్యాలీలో పాల్గొన్న మాధవరం కాంతారావు





**కూకట్ పల్లి, మే 01 (ప్రజా జ్యోతి) :** దేశంలో మరోసారి మోది ప్రభుత్వం రావడం ఖాయమని మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ కే.పీ.హెచ్.బీ కాలనీ, రోడ్ నంబర్ 1 మహాత్మా గాంధీ విగ్రహం నుండి టెంపుల్ బస్ స్టాప్ జంక్షన్ వరకు నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీలో ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులతో మాధవరం కాంతారావు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 100 సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరికయ్యారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ దేశంలో మోది హవా కొనసాగుతోంది, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు మ–రోసారి మోది ని ప్రధానిగా కోరుకుంటున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ నుండి ప్రధాని అభ్యర్థి మోది వారైతే మరి ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి పేరును సైతం ప్రకటించలేని అయోమయంలో కూటమి నేతలు ఉన్నారనీ ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఫేక్ వీడియోలు చేస్తూ తమ కుటిల బుద్ధిని నిరూపించుకుంటుందని అన్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ పీసీసి చీఫ్ రేవంత్ రెడ్డికి నోటీసులు కూడా అందాయని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ చేస్తున్న అనైతిక చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అదేవిధంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇప్పటికే బిజెపి విడుదల చేసిన ఎన్నికల మానిఫెస్టో ప్రజా ఆమోదం పొందిందని గుర్తు చేశారు. సుస్థిర సుసంపన్నమైన పాలన మోది తోనే సాధ్యమని ఈ సందర్భంగా రాజేందర్ పేర్కొన్నారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఈసారి ఎంపిగా భారీ మెజారిటీతో విజయం తథ్యమని, అందుకు ప్రజల నుండి వస్తున్న అనూహ్య స్పందననే నిదర్శనమని అన్నారు. విద్యావంతులు, వివేకవంతులు, మేధావులైన మల్కాజిగిరి పార్లమెంటు వోటర్లు ఈనెల 13న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈసారి ఈటెల రాజేందర్ మ–రోసారి మోది నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బిజెపి నాయకులు పద్మయ్య, శ్రీకర్ రావు, షేక్ షాజహాన్, మూసా పేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా పదాధికారులు, డివిజన్ కమిటీ సభ్యులు, మహిళా మోర్చా శ్రేణులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతు దారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

– సెల్ ఫోన్‌లో పరిచయమైన నిందితులతో మైనర్లు అప్రమత్తంగా ఉండాలి

– చేవెళ్ల ఏసిపి కిషన్



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి)** మైనర్ బాలికను రేప్ చేసిన ఓ వ్యక్తికి 20ఏళ్ల జైలు శిక్షతో పాటుగా రూ.40వేల జరిమానా విధిస్తూ ఎల్బీ నగర్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ న్యాయమూర్తి హరిష తీర్పు వెలువరించారని చేవెళ్ల ఏసీపీ బీ.కిషన్ తెలిపారు. బుధవారం చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. 2017 ఫిబ్రవరి 22వ తేదీన అప్పటి చేవెళ్ల సీఐ గురవయ్య రేప్,ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కిష్టపూర్ గ్రామానికి చెందిన రత్నయ్య అలియాస్ రత్నం కు ఓ మైనర్ బాలిక వీరిద్దరూ సెల్ఫోన్ ద్వారా పరిచయం కాగా.. నిందితుడు మైనర్ బాలికను మభ్య పెట్టి పలుమార్లు అత్యాచారం చేయడంతో ఆమె గర్బవతి అయ్యింది. పలుమార్లు ఆ బాలిక తనను పెళ్లి చేసుకోవాలని కోరిన నింధితుడు అందుకు అంగీకరించకపోవడంతో బాలిక చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వికారాబాద్ కు ఆ బాలిక నిత్యం చేవెళ్ల బస్ స్టేషన్ వేదికగా చేసుకుని మాట్లాడుకునేవారు. అక్కడి నుంచి యాదగిరిగుట్ట తదితర ప్రాంతాల్లో సంచరించారు.అద్దెకు గదిని తీసుకుని కొన్నాళ్ల పాటుగా అక్కడక్కడ కూడా ఉండేవారు. కాగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిన ప్రతి సరి సమాధానం దాటవేసేవాడని మైనర్ అమ్మాయి విసిగి వేసారి చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి చేవెళ్ల సీఐ గురవయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడే విధంగా పక్కడ్బందీగా వివరాలను సేకరించారు. ఎల్బీ నగర్ ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ లో ట్రయల్ నడిచింది.ఏప్రిల్ 30 వ తేదీ తీర్పువెల్లువరించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోమలత,కోర్టు కానిస్టేబుల్ సాక్షలను పకడ్బందీగా ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు సమర్పించడంతో జడ్జీ ఈ తీర్పునిచ్చారు. నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష,రూ.40వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. కొత్త వ్యక్తులను నమ్మి మోసపోవద్దని అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు. మహిళలు, యువతులు, మైనర్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి,ఎస్సై ప్రదీప్ కుమార్ లు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా

## పలు గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు చేరికలు



**శంకర్ పల్లి మే 01 (ప్రజా జ్యోతి)** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా శంకర్ పల్లి మండల మున్సిపల్ పరిధిలో బుధవారం బీడీఎల్ చౌరస్తానుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి పిసిసి కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు వై ప్రకాష్ ఆధ్వర్యంలో శంకర్పల్లి చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొనడానికి ముఖ్యఅతిథి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మనీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోవడానికి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పామేనా బీమ్ భరత్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసుకుని పార్టీలో చేరారు. సమావేశంలో రంజిత్ రెడ్డి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్ని గ్రామాలు తిరిగాము అన్నది కాదు. ఒక్కో గ్రామంలో కనీసం ఇద్దరి పేర్లు అయినా గుర్తుపట్టమని అన్నారు. కోవిడ్ సమయంలో నేను చేసిన సేవలు ఏంటో చేవెళ్ల పార్లమెంట్ ప్రజానీకానికి తెలుసు అని అన్నారు. భూ కబ్జాలలో నేను ఒక సెంటు భూమి కనుక కబ్జా చేసినట్లయితే ఆధారాలతో నిరూపించమని కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి సవాలు విసిరారు. అనంతరం బీమ్ భారత్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో శంకర్పల్లి మండలం నుంచి అతి తక్కువ మెజారిటీ రావడం బాధాకరమని అన్నారు.



ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ శ్రేణులు పార్టీలో చేరటంతో పార్లమెంట్ ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్ లు బద్దలవుతావని మరియు పదేళ్లుగా ప్రజలను దోచుకుంటున్న దుష్ట బిజెపిని గద్దె దింపాలని ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్కు ప్రజలు అధికారం కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మిర్జాగూడ, ఇంద్రారెడ్డి నగర్,దొంతాన్ పల్లి, పర్వేద అంతప్ప గూడ గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ ఎంపీపీ చిన్న నరసింహులు బిజెపి బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, మహబూబ్ హుస్సేన్, ఎజాస్, శ్రీనాథ్, ప్రవీణ్, గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, నసురుద్దీన్ మైసయ్య,లక్ష్మారెడ్డి, శ్రీధర్ ప్రశాంత్ శంకరయ్య, స్థానిక ముఖ్య సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపును ఎవ్వరు ఆపలేరు

– కొండా సంగీతా రెడ్డి



**శేరిలింగంపల్లి,మే 01(ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతా రెడ్డి చేతుల మీదుగా మియాపూర్ లో భారతీ–య జనతా పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగీత రెడ్డి మాట్లాడుతూ మన శేరిలింగంపల్లి అసెంబ్లీలో బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ప్రతి ఓటర్ ని కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటేసే విధంగా కృషి చేయాలి గత 10 సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం , గత నాలుగు నెలల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఏ యొక్క హామీని నెరవేర్చలేదు,చేవెళ్ల పార్లమెంట్ లో ఎక్కడ ప్రచారం చేసిన నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తామని,కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ గెలిపిస్తమని అన్ని వర్గాల వారు చెప్పడం సంతోషంగా ఉంది ,కాబట్టి మనమందరం కలిసి రానున్న ఈ పది రోజులు ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం చేయాలి అని అన్నారు,ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ అనిత రెడ్డి ,బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్,శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రాఘవేంద్ర రావు,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మాణిక్ రావు,హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు శ్రీధర్ రావు ,మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మధనాచారి,బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి,మహిపాల్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్,బీజేపి రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు మనోహర్,బీజేపి జిల్లా అధికార ప్రతినిధి మారం వెంకట్,బీజేపి డివిజన్ అధ్యక్షులు రామ్ రెడ్డి,ఆంజనేయులు , రాజుశెట్టి,మజ్దూర్ మోర్చా జిల్లా కన్వీనర్ వరప్రసాద్,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం కురుమ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్,బీజేపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

– గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, మే 01( ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని బసవతారక నగర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం రాజకీయాలు చేసే నాయకులు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే ప్రజా సంక్షేమ కోసం రాజకీయాలకతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరొకవైపు అని, ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి కానీ పదవుల కోసం కాదన్నారు.ప్రజా సంక్షేమం కోసం నిత్యం పనిచేసే నాయకుడు మన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు.ఇటువంటి నాయకుడిని మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్,తిరుపతి, సీనియర్ నాయకులు కిషన్ గౌలి,మహేష్ గౌలీ,శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,గోపాల్, బాబ్లు సింగ్, రాజు,శ్రీను,యాదయ్య, గోవింద, ప్రసాద్, ఉమేష్,గంగాధర్,కార్యకర్తలు, బసవతారక నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు

## దేశ సంపద ఆదాని అంబానీల పాలు చేస్తున్న నరేంద్ర మోడీ

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు



**శేరిలింగంపల్లి,మే01(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి శ్రమజీవుల శ్రమతో ఉత్పత్తిని పోగు చేస్తుంటే ఆ ఉత్పత్తి సొమ్మును నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం దుర్మార్గమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 138 మే డే కార్యక్రమంలో భాగంగా ఇనార్బిట్ మాల్ ఎదురుగా ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగిన ఆటో కార్మికుల మేడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... నాడు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడూ లోకి మార్చి కార్మికుల బ్రతుకులను పారిశ్రామిక యాజమాన్యాల కాళ్ల దగ్గర పెట్టడం బాధాకరమని ఆయన మండిపడ్డాడు. మే డే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా శ్రమ దోపిడి నుండి విముక్తి పొందిన అనేక దేశాలు ఉన్నాయని భారతదేశంలో శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు మే డే స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మిక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి రామకృష్ణ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటస్వామి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సుధాకర్ ఏఐటీయూసీ సీనియర్ నాయకులు రాములు,ఆటో యూనియన్ నాయకులు కృష్ణ,మహేష్, వెంకటేష్, కురుమయ్య, రాములు, ఏం చంద్రయ్య, బి.రాములు బాలస్వామి, బాలరాజు, పర్వతాలు, దేవేందర్ యాదవ్, వెంకటేష్, తగిరతులు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

– ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా చెవెళ్లలో

జెండా ఆవిష్కరణ చేసిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అలి దేవేందర్



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్ అన్నారు. మే డే సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిఐటియు జెండాను ఎగరవేసి అనంతరం కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో కార్మికులు మే డే జరుపుకుంటున్నారని అన్నారు. మే డే స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దించాలని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చారని దాన్ని ఫలితంగా ఎనిమిది గంటల పని పోయి 12 గంటలకు పెరిగిందని అన్నారు గత పది సంవత్సరాల బిజెపి పరిపాలనలో డబ్బు ఉన్నవాళ్లు వేల కోట్లకు ఎదిగారని పేదలు కటిక పేదరికంలోకి నెట్టబడ్డారని అన్నారు. దీనికి మోడీ విధానాలే కారణమని అన్నారు కాబట్టి వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే శక్తి కార్మిక లోకానికే ఉందన్నారు. అదేవిధంగా మేడే స్ఫూర్తితో పాలక వర్గాలపై పోరాడి కార్మికులు తమ హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చేవెళ్ల మండల నాయకులు నరసింహ సత్తయ్య దస్తగిరి జనార్ధన్ లక్ష్మి జంగమ్మ సిద్ధమ్మ విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి బీజేపీ లోకి భారీ చేరికలు



**కుత్బుల్లాపూర్ మే 1(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామార%శీ% డివిజన్ బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన ఉషోదయ కాలనీ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిక సందర్భంగా లిఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో దాదాపు 2000 మంది ఈరోజు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరారు కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లో బిజెపి అభ్యర్థికి అత్యధిక మెజార్టీ తీసుకువస్తామని రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో 8 సీట్లు బిజెపి గెలుస్తుందని 2029లో కుత్బుల్లాపూర్ లో బిజెపి జెండా ఎగరవేస్తామని రావుల శేషగిరి తెలిపారు . ఎంపీ అభ్యర్థి మాట్లాడుతూ దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచాలని వచ్చేది మూడోసారి మోడీ ప్రభుత్వమే అని తప్పకుండా అందరూ కమలం గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కొండ గెలుపు కోసం బిజెపి ఇంటింటి ప్రచారం



**చేవెళ్ల మే 01(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తరపున అల్లాడ జాలగూడ కమ్మెట గ్రామాలలో మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్ళుగా మోడీ పాలనలో దేశం సురక్షితంగా ఉందన్నారు. దేశంలో ఎలాంటి అవాంఛత ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉందన్నారు. దేశ రక్షణ కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రత్మకమైనవని అన్నారు. దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలు గౌరవిస్తూ... దేశ ప్రజల్లో ఆధ్యాత్మికత భావనను నెలకొల్పిన్నారు.కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీ గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, రామకృష్ణారెడ్డి, వైభవ్ రెడ్డి మాజీ సర్పంచ్ విట్టల్లయ్య, శర్వలింగం కిచ్చన్న గారి వెంకటరెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ బండారి శేఖర్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్ ప్రకాష్, చేగురి ప్రవీణ్ రెడ్డి, మిట్టు అభిలాష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సందీప్ గౌడ్ నరేందర్ గౌడ్, రవి, సాయి, చారి, బుడ్డన్న గారి సతీష్ రెడ్డిఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య




**శంకర్ పల్లి మే 1 (ప్రజా జ్యోతి)** చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపునిచ్చారు. మహాలింగాపురం గ్రామంలో బీ ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడప తిరిగి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన పలు అభివృద్ధి పనులను ప్రజల తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు ఎప్పుడు ఇస్తారనే విషయం,పింఛన్ డబ్బులు నాలుగు వేలకు పెంచుతామని, కోడళ్ళకు 2500, చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తానన్న హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి. బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కే గోపాల్ సహకార సంఘం అధ్యక్షుడు బద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మారేపల్లి పాపారావు, మహాలింగపురం ఎంపీటీసీ భవాని యాదగిరి, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్ రెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, మహారాజ్పేట్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మహాలింగాపురం మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవటం ఖాయం

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్ వేదిరే హనుమంత్ రెడ్డి

### - చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ముమ్మర ప్రచారం



**ఇబ్రహీంపట్నం, మే 01 (ప్రజాజ్యోతి):** మంచాల మండలం ఆరుట్లలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా గడపగడపకు వెళ్లి ఆ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర నాయకుడు వ్యవసాయ సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ వేధిరే హనుమంత్ రెడ్డి రాష్ట్ర నాయకుడు మాజీ సర్పంచ్ సుంకరి పాండరీనాథ్ గౌడ్ మాట్లాడుతూ ప్రచారంలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో లభిస్తున్న ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలుపై విష ప్రచారం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలు చేసే విషయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ ఆనంగల్ల యాదయ్య, నాయకులు మారగోని మాసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి:** శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ప్రజలకు తెలిపారు.బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్,జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్,జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్,సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ,కో ఆప్షన్ మెంబర్ లాయక్,మండలంలోని ముఖ్య నాయకులు మండలంలోని ఎంపీటీసీలు,తాజా మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచులు, గ్రామకమిటీ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి పెద్దమ్మ గుడి వార్షికోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం మూడవ పంచమ వార్షికోత్సవ వేడుకలు నేటి నుంచి శనివారం వరకు జరుగుతాయని ముదిరాజు సంఘం అధ్యక్షులు మిద్దె శివకుమార్, పెద్దమ్మ గుడి కమిటీ అధ్యక్షుడు కాట రమేష్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి నాగరాజు, చిలుముల శ్రీనివాస్ లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఉదయం గణపతి పూజ, అఖండ దీపారాధన, నవగ్రహ సర్వతోభద్ర మండపస్థాపన, హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమమాలు నిర్వహిస్తామని, సాయంత్రం పోచమ్మకు బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు కుండ సంస్కారం, అగ్ని ప్రతిష్ట, హారతి, సాయంత్రం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమం ఉంటుందని, రాత్రి కాకి పడిగెల వారిచే ఒగ్గు కథ కార్యక్రమం ఉ ంటుందని తెలిపారు. 4 వ తేదీ శనివారం రోజున పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణం జరుగుతుందని.. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం పెద్దమ్మ కు బోనాలు సమర్పించడం జరుగుతుందని, రాత్రి కాకి పడిగెల వారిచే పెద్దమ్మ ఒగ్గు కథ కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.

# మే డే స్ఫూర్తితో హెల్త్ క్యాంప్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** మే డేను పురస్కరించుకొని 19వ వార్డులో బుధవారం కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు అలాగే 19వ వార్డులో ఉన్న కార్మికుల పిల్లలకు ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించి.వారికి ఉచితంగా మందులు కూడా అందించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు కౌన్సిలర్ రవీందర్ మరియు సిరి చిల్డ్రన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరాం ఆసుపత్రి ఎండీ ఇమ్రాన్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు బయ్యారం ఇస్తారి, పుట్ల దినేష్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 68, 69, 70, 71 పోలింగ్ కేంద్రాలను

# తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి




**జహీరాబాద్, మే 01( ప్రజా జ్యోతి న్యూస్ )** బుధవారం నాడు ఎన్నికల పరిశీలకులు గోపాల్ జి తివారి జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ పోలింగ్ కేంద్రాలు 68, 69, 70, 71 ను పరిశీలించి,పోలింగ్ కేంద్రాల్లో గల వసతుల ను, బి ఎల్ ఓ లా దగ్గర ఉన్న ఓటర్ లిస్ట్ లు మరియు రిజిస్టర్ లు ఓటింగ్ స్లిప్ ల పంపిణీ వివరాలను తెలుసుకొని, వేసవి కాలం ఎండల తీవ్రత దృష్ట్యా ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కాలగకుండా ప్రతి పోలింగ్ కేంద్రం ఆవరణలో టెంట్ సౌకర్యం మరియు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు వెంటా జహీరాబాద్ ఆర్ డి ఓ %ద% ఏ ఆర్ ఓ రాజు మరియు స్థానిక డీఎస్పీ ,సిఐ, ఎస్ ఐ మరియు స్థానిక తహసీల్దార్ సంజీవరావు, గిర్దావర్ రామారావు పాల్గొన్నారు.

# పొట్టిపల్లిలో కరెంట్ షాక్‌తో యువకుడు మృతి



**ఝరాసంగం, మే 01( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ మండల పొట్టిపల్లి గ్రామంలో కరెంట్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం నాడు చోటు చేసుకుంది ఝరాసంగం మండలం పొట్టిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి వెంకటేశ్ కుమారుడు ఉప్పరి పాండు వారి ఇంట్లో శుభకార్యంలో పని చేస్తుండగా కరెంట్ షాక్ తగలడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు, కరెంట్ షాక్ తో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# నీలం మధుకు ఓటేసి గెలిపించాలి

## బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం
## టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

**మెదక్ ప్రజాజ్యోతి :** బీజేపీ వస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



ఆందోళన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు, మేధావులు, మైనారిటీలు, బీసీల ముఖ్య నాయకులతో బుధవారం నిర్వహించిన సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా బీజేపీ పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్ ను 30 శాతం, వ్యవసాయ సబ్సిడీలను 43 శాతం తగ్గించిందని అన్నారు. ప్రజల నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు కూడా విపరీతంగా పెంచడంతో సామాన్య మానవులు జీవనం సాగించలేని పరిస్థితికి తీసుకుని వచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం జీఎస్టీ ద్వారా 38 లక్షల కోట్లు అదనపు ఆదాయాన్ని ఖజానా నింపుకున్నట్లు వివరించారు. పెట్రోల్, డీజిల్ ధరల పన్నుల రూపంలో 16 లక్షల కోట్లు అదనంగా వసూలు చేశారని అన్నారు. ఇన్ని రకాలుగా ప్రజలను దోచుకుంటూ కాకుల దగ్గర దోచి గద్దలకు పెట్టినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పుడు మళ్లీ సమాజంలో అసమానతలను పెంచేందుకు మాకు 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తానని చెప్పిన బీజేపీ కి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం తెలంగాణ జన సమితి కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ న్యాయం చేసేందుకు కట్టుబడి ఉందని, అందుకోసం మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ చేయబోయే దారుణాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి ప్రజా సంఘాల నాయకులు, మేధావులతో అందరినీ కలిపి ఒక్కతాటిపైకి తీసుకుని వచ్చి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. రాబోయే 10 రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కరపత్రాలు అన్నారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొనగంటి రవికుమార్ మాట్లాడుతూ 2014 అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తూ మద్దతు ధర అమలు చేస్తామని వారి మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను బీజేపీ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో వరి పండించే ప్రతి రైతుకు ఒక సీజన్ లో ఎకరానికి 15 వేల నష్టం జరుగుతుందన్నారు. రైతులకు ఇచ్చినటువంటి ముఖ్యమైన హామీ 10 సంవత్సరాలైనా అమలు చేయకపోవడంతో మోడీ చేసిన మోసంగా తాము భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల ఆదాయాన్ని 2017 సంవత్సరంలో రెట్టింపు చేస్తానని చెప్పిన మోడీ 2024 వచ్చినా ఆదాయాన్ని రెట్టింపు చేయలేదని అన్నారు. ఇటీవల కాలంలో చేసిన సర్వే లో రైతుల సగటు ఆదాయం 9 వేల రూపాయలు గా గుర్తించగా, 92 శాతం రైతులు అప్పుల ఊబిలోకి నెట్టబడినట్లు తెలిపారు. తెలంగాణ లో ముఖ్యంగా వ్యవసాయ కూలీగా ఎక్కువ శాతం మంది జీవనం సాగిస్తున్నారని,వారికి వేసవి కాలంలో ఉపాధి హామీ పనులను 100 రోజులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం గత 10 ఏళ్ల కాలంలో ఉపాధి హామీ పని దినాలను 50 రోజులు కూడా కల్పించడం లేదని అన్నారు. అంతే కాకుండా వారికి చెల్లించాల్సిన రోజు వారి వేతనాన్ని కూడా రూ.230 అతి తక్కువగా నిర్ణయించిందని, అది కూడా పూర్తిగా చెల్లించకుండా 150, 130 రూపాయలు చెల్లించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం రెండు నిర్దిష్టమైన హామీలను ప్రవేశపెట్టిందన్నారు. దానిలో ఒకటి స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తూ వరికి మద్దతు ధర కల్పిస్తూ బయట వ్యాపారస్తులు కూడా అదే ధరకు రైతుల వద్ద కొనుగోలు చేసే విధంగా చట్టాలను తీసుకువస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనిని తాము స్వాగతిస్తూ ఇది రైతులకు మేలు చేసేదిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులను కూడా ఖచ్చితంగా వంద రోజులు అమలు చేస్తూ 400 రూపాయల వేతనాన్ని చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు, దీని ద్వారా ఒక వ్యవసాయ కుటుంబానికి 40 వేల ఆదాయం రానున్నట్లు తెలిపారు. జీఎస్టీ కి సంబంధించిన పన్నులను వ్యవసాయ ఉపకరణాలపై మినహాయింపు ఇస్తామని కూడా హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు కొండల్ రెడ్డి, సభ్యులు పీడీ ఆనందం, భుజంగం రెడ్డి, మైనార్టీ నాయకులు అబేద్ అలీ, న్యాయవాది గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు దయాసాగర్, పలు సంఘాల నాయకులు గంట సంపత్, ప్రభాకర్, ప్రభుదాస్, రామచందర్, దేవరం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల ఉద్యోగులకు
# ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెంటర్లు

- ఈ నెల 04 నుండి 08 వరకు అందుబాటులో పోస్టల్ బ్యాలెట్ సెంటర్లు
- జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్
- పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో

14,000 మంది పోస్టల్ బ్యాలెట్స్ ద్వారా ఓటు హక్కు వినియోగం



**మెదక్ ప్రజాజ్యోతి : 01 మే** ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక ఆర్డిఓ కార్యాలయాల్లో, కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 04 నుండి 08 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలులో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి 06 -మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు అలెర్ట్మెంట్ కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు .ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు విషయాన్ని సరైన అవగాహనతో ఈ ప్రక్రియ కొనసాగించాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి వారికి తగు సూచనలు చేశారు కలెక్టర్ స్వయంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించే 13బి , 13సి , కవర్స్‌పార్ట్ నెంబర్ ,సీరియల్ నెంబర్ కరెక్ట్ గా ఉన్నాయా లేదా అనేదాన్ని పరిశీలించారు. నియోజక వర్గానికి సంబంధించిన వారికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్, ఇతర నియోజక వర్గం, జిల్లాలకు చెందిన ఉద్యోగులకు వేర్వేరు ఫెసిలిటేషన్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, ఆయా కేంద్రాలలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కూడా వినియోగించు కొంటున్నారని చెప్పారు. దీనికి తోడుగా ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక ఆర్డిఓ కార్యాలయాల్లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పార్లమెంట్ కాన్స్టెన్సీ సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివారం కూడా ఫెసిలిటేషన్ సెంటర్లు పనిచేస్తాయని, ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల ప్రాణత్యాగాలే మేడే



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 1** లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల ప్రాణత్యాగాల పోరాట ఫలితమే మేడే అని సిఐటియు జిల్లా నాయకురాలు నరసమ్మ పేర్కొన్నారు .కౌడిపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు సుహాసిని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 8 గంటల పని దినాలను కేంద్ర ప్రభుత్వం 12 గంటలు చేస్తూ చట్టం చేసిందన్నారు. కనీస వేతనం పని భద్రత తో పాటు 138 సంవత్సరాల గడుస్తున్న కార్మికుల పరిస్థితి మారలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కార్మికులు చమటోర్చి పని చేసినప్పటికీ ప్రమాద బీమా, ఈ ఎస్ ఐ ,.పి ఎఫ్ లేకపోవడంతో పాటు శ్రమదోపిడి చేస్తుందన్నారు. కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈరోజు మేడేగా జరుపుకుంటున్నామన్నారు. కార్మికుల శ్రమకు సరైన వేతనం ఇవ్వకపోవడంతోనే కార్మికులంతా ఏకమై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పోరాటాల్లో ఎంతోమంది కార్మికులు పోలీసు తూటాలకు బలై ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. పని దినం వేళలు తగ్గించాలని కార్మికులకు సరైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసిన కార్మికులపై పోలీసులు కాల్పులలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు బలైపోయారన్నారు. విసిగి వేసారిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణ గౌడ్ భవన కార్మిక అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు గొల్ల మల్లేశం కోశాధికారి శీను నాసర్ ఖాన్ బాలకిషన్ నరేందర్ బాలకృష్ణ మధు జావీద్ కళ్యాణ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ భవన్లో జరిగిన మేడే కార్మికవర్గం సభలో పాల్గొన్న
# బిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం




**శివ్వంపేట ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సదర్భంగా హైదరాబాద్ లోని బిఆర్ఎస్ భవన్లో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ముఖ్య అతిథిగా హాజరైనారని బిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బి జె పి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతరేక చట్టాలను రద్దు చేయాలని డిమండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతరేక 44 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేసి అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000/- రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులను బిఆర్ఎస్ పార్టీ కడుపులో పెట్టుకుని చూసుకున్నదని గుర్తు చేశారు. రానున్న రోజులలో కూడా బిఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల కార్మికుల న్యాయమైన డిమాండ్లను సాధించడంలో అండగా ఉంటుందని,వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించి అత్యధిక ఎం పి సీట్లు గెలిసెల బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు పని చేయాలని కోరారు.అదేవిధంగా మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి ఉన్నత చదువులు చదివిన వ్యక్తి అని,అన్ని రంగాల ప్రజల సమస్య లు తెలిసిన వ్యక్తి అని,వారిని ఎం పి గా గెలిపించి పార్లమెంట్ కి పంపితే పేద ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటారని అన్నారు.అందువలన బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ ఎం పి అభ్యర్థి పి వెంకట్ రాంరెడ్డి ని కారు గుర్తు పైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఆర్ టి యు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరివీరేశం విజ్ఞప్తి చేశారు.

## నేడు కార్మికులు అన్ని రంగాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

– భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంలో మేడే సందర్భంగా కార్మిక రోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొండ మల్లయ్య గార్డెన్ లో భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుదరిపల్లి చంద్రం మాట్లాడుతూ నేడు కార్మికులు అన్ని రంగాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ప్రపంచంలో ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తారన్నారు. భవన నిర్మాణ రంగంలో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు అని. పేద కార్మికులకు ప్రభుత్వాలు ఉచితంగా ఇండ్లు నిర్మించి అందించాలన్నారు. కార్మికులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కార్మికుల పక్షాన బీఎన్ఆర్కేఎస్ పోరాడుతుందన్నారు. ఈ సందర్భంగా బీఎన్ఆర్కేఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా ఆకుల ప్రశాంత్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో శ్రీ చైతన్య జయభేరి



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య స్కూల్ సిద్దిపేట బ్రాంచ్ 2 విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఈ ఫలితాలలో 15 మంది విద్యార్థులకు అత్యధికంగా 10/10 %ు్గూ% లు సాధించారు. 18 మంది విద్యార్థులు 9.8 పైగా సాధించారు. 17 మంది విద్యార్థులు 9.7పైగా %ు్గూ% లు సాధించారు. 9.4 %ు్గూ% లు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఐఐటీ, మెడికల్ కోచింగ్ తోపాటు స్టేట్ సిలబస్ లోకూడా అత్యున్నత ప్రతిభను కనబరిచారని తెలిపారు. విద్యా సంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ %×ూువీ%, జేఎస్ఓ వంటి ఏ ఓలంపియాడ్ పోటీ పరీక్షలలోనైన శ్రీ చైతన్య విద్యార్థులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తామపలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ జయ అధ్యాపక బృందం అభినందించారు.

## ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట(చిన్నకోడూరు)ప్రజాజ్యోతి:** బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా చిన్న కోడూరు మండల కేంద్రం లో నిర్వహించిన రోడ్ షో లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి అన్నారు వాళ్ళ మీద గట్టిగ కొట్లడుతున్నారని కెసిఆర్ ప్రచారం ను ఆపారు. రేవంత్ భూతులు మాట్లాడితే ఆపరు.. మోడీ మత విద్వేషాలు రెచ్చగొడితే ఆపరు. అన్నారు ఎన్నికల కమిషన్ కు ఇవి కనిపించవా? అన్నారు. కెసిఆర్ ప్రజల ప్రతి గుండె గుండెలో ఉ ంటాడు. అన్నారు కెసిఆర్ బస్సు యాత్ర చేస్తానంటే గజ గజ వణుకుతున్నారు. అన్నారు ముఖ్యమంత్రి స్థాయి దిగజారి రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడు. అని కెసిఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా జిల్లాలు అయ్యేవా. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా వెంకటరామిరెడ్డిని గెలిపించాలి. అన్నారు కలెక్టర్‌గా సేవలు అందించి, ఎంపీగా సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డ కలెక్టర్ గా సేవలు అందించి, ఎంపీగా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం అన్నారు మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డివంద కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు ఉచిత విద్య అందిస్తాను. అన్నారు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ అందిస్తాను. అన్నారు నియోజకవర్గంలో అర్హులందరికీ 10 లక్షల ప్రమాద బీమా చేస్తా అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమంలో జిల్లా పరిషత్ చెర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ , ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి నూతనకమిటి సభ్యులు నియామకం

**జహీరాబాద్, మే 01(ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎండి ఖలీల్ ఆధ్వర్యంలో నూతనంగా కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. జహీరాబాద్ కార్యదర్శిగా మచ్నూర్ గ్రామానికీ చెందిన దేవాపుత్ర ఝరాసంఘం మండలం బిడే కన్నా గ్రామానికీ చెందిన ఎండి మహబూబ్ ని నియమించి నియామక పత్రం అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి ప్రవీణ్ కుమార్, రైతుహక్కుల సాధన సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

– నాడు బ్రిటిష్ పన్నులు, నేడు బిజెపి పన్నులు బ్రిటిష్ వారికి పట్టిన గుణపాటమే

– బిజెపికి వారికి పట్టాలి జిల్లా ఉపాధ్యక్షులు చౌదరి

– తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్





**కోరుట్ల టౌన్, మే 1 ( ప్రజాజ్యోతి)** ఈరోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల బస్టాండ్ ఇన్ గెట్ పక్కన భవన నిర్మాణ కార్మిక సంఘం(%జ×ుఖ% ) ఆధ్వర్యంలో వ్యవసాయం మార్కెట్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేసి మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు %+%. తిరుపతి నాయక్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు %హీూ%. చౌదరి, మాట్లాడుతూ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం చికాగోలో జరిపిన ఉద్యమ స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కి,4 నూతన లేబర్ కోడులను తీసుకొచ్చి పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రైతులకు శాపంగా మారిన నల్ల చట్టాలను తెచ్చి 750 మంది రైతుల చావుకు బిజెపి కారణమైందని అన్నారు. బిజెపికి దేశభక్తి లేదని దేశాన్ని దోచుకోవడమే వారి లక్ష్యమని రానున్న ఎన్నికల్లో కార్మికులు ఆలోచన శక్తితో రైతు కార్మిక ప్రజా వ్యతిరేక బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బ్రిటిష్ హయంలో జుట్టు పన్ను మాదిరిగానే బిజెపి ప్రభుత్వంలో జిఎస్టి రూపంలో పిల్లలు తాగే పాలు పెరుగు నిత్యవసర వస్తువులపై 18 శాతం జీఎస్టీలు వేసి పేదల ఉసురు తీసుకుంటుందని అన్నారు. చివరికి చనిపోయాక కూడా శవపేటికల పైన పనులు వేస్తూ బ్రిటీష్ వారిని మించిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలందరూ ఐక్యంతో బ్రిటిష్ వారిని తరిమినట్టుగానే బిజెపి వారిని గద్దె, తగిన గుణపాఠం చెప్పాలని, నైజాం నవాబులను ఎదుర్కొని వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన ఎర్రజెండా చరిత్రను వక్రీకరిస్తూ కొన్ని పార్టీలు కార్మిక దినోత్సవం రోజు రాజకీయ జెండాలను ఎగురవేయడం సిగ్గుచేటు అన్నారు. కార్మికుల రక్తంలో తడిచిన ఎర్రజెండాను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని కుల మతాలకు పార్టీలకు అతీతంగా ఎవరైనా ఎర్రజెండాను ఎగరవేయాల్సిందేనని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలు జరుపుకునే ఏకైక పండుగ కార్మిక దినోత్సవమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు %వీ%. మైపాల్ నాయక్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక యూనియన్ (%జ×ుఖ%) జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కుంచం శంకర్, వర్ర చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు %ూ%. విజయ్, అభితేజ, మర్రియా వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ మల్లయ్య, ఎర్ర సాయిలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సేస్సీ ఫలితాలలో రెయిన్బో హై స్కూల్ ప్రభంజనం

– 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు అధికారుల అభినందన







**సిరిసిల్ల, మే 1, (ప్రజాజ్యోతి):** సిరిసిల్ల పట్టణంలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్టూడెంట్స్ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనాన్ని సృష్టించారు. 16 మంది విద్యార్థులలో నలుగురు విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు 9.8, ఇద్దరు 9.7, 6 మంది విద్యార్థులు 9.0 జిపిఏ ఆపైన సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎస్పీలు అభినందించారు.